తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
శనివారం
01 మార్చి 2025
పేజీలు : 08





# మామునూర్ ఎయిర్‌పోర్టుకు గ్రీన్‌సిగ్నల్

**వరంగల్ బ్యూరో, ఫిబ్రవరి 28 (జనం సాక్షి) :** వరంగల్ జిల్లా మామునూర్ ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం అనుమతిని మంజూరీ చేసింది. ఈ మేరకు మామునూర్ ఎయిర్ పోర్ట్ కు అనుమతిని మంజూరీ చేస్తూ కేంద్ర పౌరవిమానయాన మంత్రిత్వశాఖ కార్యదర్శి అమిత్ కుమార్ జా, ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఛైర్మన్ కు లేఖ రాశారు. మామునూర్ విమానాశ్రయాన్ని అభివృద్ధి చేసి, తిరిగి కార్యకలాపాలు ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విమానాశ్రయ ప్రాధికార సంస్థ అభ్యర్థనకు కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది నిర్ణయం తీసుకుంది. గత పదేండ్లుగా పెండింగ్ లో ఉన్న ఎన్ఓసీని అడ్డంకిని రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి జీఎంఆర్ సంస్థ యాజమాన్యంతో సంప్రదింపులు జరిపి కీలక పాత్ర పోషించారు. దీంతో హెచ్ ఏ ఐ ఎల్ తన బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ మీటింగ్ ఏర్పాటు చేసుకొని మామునూర్ విమానాశ్రయ అభివృద్ధికి అడ్డంకిగా ఉన్న 150 కిలోమీటర్ల నిబంధనను సవరిస్తూ ఎన్ఓసి ఇచ్చారు. తాజాగా ఈ ఎన్ఓసీని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ఆమోదించింది ఈ మేరకు కేంద్ర పౌరవిమానయాన మంత్రిత్వశాఖ కార్యదర్శి అమిత్ కుమార్ జా, ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఛైర్మన్ కు లేఖ ద్వారా తెలిపారు. దీంతో మామునూర్ ఎయిర్ పోర్టు నిర్మాణం మరింత వేగంగా ముందుకు సాగుతుంది.

విమానాశ్రయ ప్రాధికార సంస్థ (ఏ ఏ ఐ)యువో నోట్ నెం. పి ఎల్ జి/501/ వరంగల్ /2025/80 తేదీ 03.02.2025 ప్రకారం, తెలంగాణ ప్రభుత్వం 05.12.2024 మరియు 17.11.2024 తేదీలలో పంపిన లేఖలను ప్రస్తావిస్తూ, హైదరాబాదు ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ (హెచ్ ఏ ఐ ఎల్) మామునూర్ ఎయిర్ పోర్ట్ అభివృద్ధికి 'నో అబ్జెక్షన్ సర్టిఫికేట్' (ఎన్ఓసి) జారీ చేసినట్లు లేఖలో పేర్కొంది.

అంతేకాదు, మామునూర్ ఎయిర్ పోర్ట్ అభివృద్ధికి కావాల్సిన 253 ఎకరాల అదనపు భూమిని తెలంగాణ ప్రభుత్వం విమానాశ్రయ ప్రాధికార సంస్థ (ఏ ఏ ఐ ) అప్పగించేందుకు ఇంతకు ముందే 205 కోట్ల రూపాయలను తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన విషయం తెలిసిందే.

### మామునూర్ ఎయిర్ పోర్టుకి సంబంధించి అదనపు సమాచారం

కేంద్ర ప్రభుత్వం – హైదరాబాదు ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్( హెచ్ ఏ ఐ ఎల్) మధ్య ఒప్పందం హైదరాబాద్ గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయ నిర్మించేటప్పుడు కేంద్రంతో... మిగతా 2లో..



# వరంగల్ రైల్వేస్టేషన్‌కు సొబగులు

**రూ 25.41 కోట్ల వ్యయంతో అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద పునరాభివృద్ధి**

- రైలు వినియోగదారులకు సౌకర్యం, సౌలభ్యం
- శర వేగంగా కొనసాగుతున్న పనులు

**వరంగల్ ప్రతినిధి, ఫిబ్రవరి 28 (జనం సాక్షి) :** భారతీయ రైల్వేలో ప్రయాణీకులకు ప్రపంచ స్థాయి సౌకర్యాలను అందించాలనే దృక్పథంతో భారీ స్థాయిలో రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధి పనులు చేపట్టడం ద్వారా గొప్ప పరివర్తన దిశగా పురోగమిస్తుంది. " అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్" (ఏ.బి.ఎస్.ఎస్.) కింద, తెలంగాణ వ్యాప్తంగా 40 రైల్వే స్టేషన్‌లను రూ. 2,737 కోట్ల అంచనా వ్యయంతో, ఆధునిక ప్రయాణీకుల సౌకర్యాలను అందించడానికి, వాటిని ప్రాంతీయ జనాభాకు వృద్ధి కేంద్రాలుగా మార్చడానికి పునరాభి వృద్ధి చేయబడుతున్నాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆగస్టు 2023 ఫిబ్రవరి, 2024లో తెలంగాణ రాష్ట్రంలో స్టేషన్ల పునరాభివృద్ధికి శంకుస్థాపన చేయడంతో ఈ పథకానికి మరింత ప్రోత్సాహం లభించింది. ప్రపంచ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా పెద్ద ఎత్తున చేపట్టిన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పనులను ఈ జాబితాలో చేర్చారు. వాటితో పాటుగా జంట నగరాల ప్రాంతంలో ఇప్పటికే ఉన్న ఇతర రైలు టెర్మినళ్లలో రద్దీని తగ్గించ డానికి చర్లపల్లి స్టేషన్ సకల సౌకర్యాలతో అభి వృ ద్ధి చేయబడింది మిగతా 2లో..



## సరస్వతి పుష్కరాల ఏర్పాట్లు
# వేగవంతం చేయాలి

- ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి, ఫిబ్రవరి 28 (జనం సాక్షి):** సరస్వతి పుష్కరాల సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లుపై రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఇరిగేషన్, ఆర్ డబ్ల్యూ ఎస్, దేవాదాయ, విద్యుత్ శాఖల అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇరిగేషన్ 4, పంచాయతి రాజ్ ఇంజినీరింగ్ విభాగం 7, మిషన్ భగీరథ 15, దేవస్థానం ఇంజినీరింగ్ విభాగం 28, విద్యుత్ 11 మొత్తం 65 పనులు పూర్తి చేయాల్సి ఉన్నట్లు తెలిపారు. త్వరలో ఎన్నికల కోడ్ ముగియనున్నందున పనులు సత్వరమే చేపట్టేలా అన్ని శాఖల అధికారులు సన్నద్ధంగా ఉండాలని సూచించారు. జిల్లాలో జరిగే సరస్వతి పుష్కరాలు అత్యంత ప్రాముఖ్యత కలిగి ఉన్నందున, అన్ని ఏర్పాట్లు ఏప్రిల్ నెలాఖరు నాటికి పూర్తిచేయాలని ఇంజినీరింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. యాత్రికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు క్రమబద్ధంగా పూర్తి చేయాలి అన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఇరిగేషన్ ఈఈ తిరుపతి, పిఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈఈ నిర్మల, విద్యుత్ శాఖ డీఈ పాపిరెడ్డి, దేవాదాయ శాఖ డిఈ, దేవస్థానం కార్య నిర్వహణ అధికారి, తహసీల్దార్, ఎంపీడీఓ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ రైల్వేస్టేషన్‌కు సొబగులు

నగర ప్రజల సౌకర్యార్థం ప్రత్యామ్నాయ టెర్మినల్‌గా అవతరించింది. రైల్వే మంత్రిత్వ శాఖ రైల్వే స్టేషన్‌లను ఆధునీకరించడం, దీర్ఘకాలిక దృష్టితో నిరంతర ప్రాతిపదికన అభివృద్ధిని చేయడం లక్ష్యంగా పెట్టుకుని అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ విధానాన్ని రూపొందించింది. ఈ ఆలోచన ఎప్పటికప్పుడు పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా మరియు రైల్వే స్టేషన్‌ల ప్రోత్సాహాన్ని పెంచే మాస్టర్ ప్లాన్ ప్రకారం వివిధ కీలక అంశాల అమలుపై ఆధారపడింది.

**వరంగల్ రైల్వే స్టేషన్ గురించి..**

భారతదేశం అంతటా రైల్వే స్టేషన్లను పునరాభివృద్ధి చేసే లక్ష్యంతో అమృత్ భారత్ స్టేషన్ పథకం (ఏ.బి.ఎస్.ఎస్.) కింద పునరాభివృద్ధి చేయబడుతున్న తెలంగాణలోని 40 రైల్వే స్టేషన్లలో వరంగల్ రైల్వే స్టేషన్ ఒకటి. వరంగల్ రైల్వే స్టేషన్ గొప్ప చరిత్రతో, సాంస్కృతిక ప్రాముఖ్యత కలిగి ఆధునిక సౌకర్యాలతో, ఈ ప్రాంతం రవాణా వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తూనే ఉంది.తెలంగాణలోని వరంగల్ నగరం నడిబొడ్డున ఉన్న వరంగల్ రైల్వే స్టేషన్‌కు గొప్ప చరిత్ర ఉంది. ఈ స్టేషన్ దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని ఢిల్లీ-చెన్నై ప్రధాన మార్గంలో భాగం. ఈ స్టేషన్ నిర్మాణం కాకతీయ వాస్తుశిల్పం నుండి ప్రేరణ పొందింది, ఇది ఈ ప్రాంత సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబిస్తుంది. గడిచిన కొన్ని సంవత్సరాలుగా ఈ స్టేషన్లో కొత్త ప్లాట్‌ఫారమ్‌లు, ట్రాక్‌లు, సౌకర్యాల జోడింపుతో సహా అనేక విస్తరణలు, ఆధునికీకరణలు చేపట్టబడినాయి. వరంగల్ రైల్వే స్టేషన్ ఒక ప్రధాన రవాణా కేంద్రం. ఇది నగరాన్ని భారతదేశంలోని వివిధ ప్రాంతాలకు కలుపుతుంది. దీనికి నాలుగు ప్లాట్‌ఫారమ్‌లు ఉన్నాయి పెద్ద సంఖ్యలో ప్రయాణీకులకు సేవలను అందిస్తుంది. ప్రస్తుతం ఈ స్టేషన్, విశాలమైన కాన్కోర్స్, వెయిటింగ్ హాల్స్, ఫుడ్ స్టాల్స్ మరియు రెస్ట్‌రూమ్‌లతో సహా వివిధ ప్రయాణీకులకు అనుకూలమైన సౌకర్యాలతో మరింత పునరాభివృద్ధి అవుతోంది. ఇది దివ్యాంగ ప్రయాణీకులకు ప్రత్యేక టాయిలెట్లు మరియు ర్యాంప్‌లు వంటి సదుపాయాలను కూడా కలిగి ఉంది. వరంగల్ రైల్వే స్టేషన్ సికింద్రాబాద్ డివిజన్ పరిధిలోకి వస్తుంది మరియు నాన్-సబర్బన్ గ్రేడ్-3 (ఎన్.ఎస్.జి-3)గా వర్గీకరించబడింది. కాజీపేట విజయవాడ సెక్షన్‌లో నున్న ఈ స్టేషన్ రూ 41.09 కోట్ల వార్షిక ఆదాయంతో సగటున రోజుకు 31,887 మంది ప్రయాణీకుల రాకపోకలతో కాజీపేట, హనుమకొండ , వరంగల్ మరియు చుట్టుపక్కల ఉన్న ప్రయాణీకులకు సేవలను అందిస్తుంది. వరంగల్ స్టేషన్ నుండి ఒక జత రైళ్లు ఒరిజినేట్/ టర్మినేట్ అవుతాయి దాదాపు 137 రైళ్లు ఆగుతాయి. ఈ స్టేషన్ న్యూఢిల్లీ, హౌరా, చెన్నై, విజయవాడ, విశాఖపట్నం, సికింద్రాబాద్, తిరుపతి వంటి అనేక దిశలలో ముఖ్యమైన సూపర్‌ఫాస్ట్ రైళ్లకు స్టాప్‌లను కలిగి ఉంది. అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్(ఏ.బి.ఎస్.ఎస్) కింద గుర్తించబడి సుమారుగా రూ. 25.41 కోట్ల వ్యయంతో ఈ స్టేషన్‌ను పునరాభివృద్ధి చేయడం జరుగుతోంది. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద ప్రణాళిక చేయబడిన పనులు :స్టేషన్ భవనం ముఖద్వారం అభివృద్ధి, ఆకర్షణీయమైన ప్రవేశ ద్వారం ఏర్పాటు, ప్రయాణీకుల సౌకర్యార్థం 12 మీటర్ల వెడల్పు గల పాదాచారుల వంతెన (ఫుట్ ఓవర్ బ్రిడ్జి) నిర్మాణంతో పాటు 3 లిఫ్టులు, 4 ఎస్కలేటర్ల ఏర్పాటు. ప్లాట్‌ఫామ్ ఉపరితల మెరుగుదలలు. ప్లాట్‌ఫారమ్‌పై అదనపు కప్పు ఏర్పాటు. ఇప్పటికే ఉన్న టాయిలెట్లకు మెరుగుదలలు, దివ్యాంగుల సౌకర్యాలతో సహా కొత్త టాయిలెట్ బ్లాకుల నిర్మాణం. వెయిటింగ్ హాల్ అభివృద్ధి. స్టేషన్ వినియోగదారులకు ఆహ్లాదకరమైన ప్రాకృతిక అనుభవాన్ని అందించడానికి స్టేషను ఆవరణలో పచ్చదనాన్ని పెంచడం, ట్రాఫిక్ సజావుగా సాగడానికి స్టేషన్ ప్రాంగణం మెరుగుదల. స్టేషన్ ప్రాంతాలలో కళలు మరియు సంస్కృతి చిత్రీకరణ. ప్రయాణీకులకు అనుకూలమైన సంకేతాలు, రైలు సూచిక బోర్డులు, కోచ్ సూచిక బోర్డులు మొదలైనవి. ఇప్పటివరకు మొత్తం 50% పైగా పనులు పూర్తయ్యాయి. అన్ని పనులు ఏకకాలంలో పురోగతిలో ఉన్నాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకోవడమైనది.

## మామునూర్ ఎయిర్ పోర్టుకు గ్రీన్ సిగ్నల్

హైదరాబాదు ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ హెచ్ ఏ ఐ ఎల్ సంస్థ చేసుకున్న ఒప్పందంలోని క్లాజ్ 5.2 లో 25 సంవత్సరాల లోపల, 150 కిలోమీటర్ల పరిధిలో ప్రస్తుతం అందుబాటులో ఉండి అభివృద్ధి చేసేవి మరియు మరో కొత్త దేశీయ/అంతర్జాతీయ విమానాశ్రయానికి అనుమతించరాదని ఆనాడు హెచ్ ఏ ఐ ఎల్ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. దీంతో ఈ పరిధిలో రాష్ట్రంలో ఇప్పటి వరకు మరో ఎయిర్ పోర్టు నిర్మాణం జరగలేదు. అయితే, రాష్ట్ర ప్రభుత్వం పలుమార్లు అభ్యర్ధన చేయగా హెచ్ ఏ ఐ ఎల్ తన బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ మీటింగ్ ఏర్పాటు చేసుకొని మామునూర్ విమానాశ్రయ అభివృద్ధికి అంగీకారం తెలిపింది.

## నూతన శాస్త్ర సాంకేతిక ఆవిష్కరణలో విద్యార్థులు గ్లోబల్ లీడర్‌గా ఎదగాలి

- జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ శ్రీనివాస్..



**చెన్నారావుపేట, ఫిబ్రవరి 28 (జనం సాక్షి):** నూతన శాస్త్ర సాంకేతిక ఆవిష్కరణలో విద్యార్థులు గ్లోబల్ లీడర్ గా ఎదగాలని జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సిద్ధార్థ హై స్కూల్ లో అంతర్జాతీయ సైన్స్ డే ను పురస్కరించుకొని పాఠశాలలో ఏర్పాటుచేసిన సైన్స్ ఫెయిర్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి నూతన పరిజ్ఞానంతో కొత్త విషయాలను ఆవిష్కరించాలన్నారు. విద్యార్థులు సైన్స్ పట్ల మరింత ఆసక్తిని పెంచుకోవాలని అన్నారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులు ప్రదర్శించిన వివిధ ఎగ్జిబిట్లను తిలకించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ, ఎంపీడీవో శ్రీవాణి, ఎస్ఐ రాజేష్ రెడ్డి, సిద్ధార్థ విద్యా సంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి, ట్రస్మా డివిజన్ అధ్యక్షులు పాశికంటి రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు జహంగిర్, మాజీ జడ్పిటిసి జున్నుతుల రాంరెడ్డి, ప్రిన్సిపాల్ అండెం కరుణాకర్ రెడ్డి, ఏఎస్ఐ లక్ష్మణమూర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తకు పరామర్శ

**చెన్నారావుపేట, ఫిబ్రవరి 28 (జనం సాక్షి):** మండలం కోనాపురం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తను కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి శుక్రవారం పరామర్శించారు. కొన్ని రోజులుగా ఇదే గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త కోరె ప్రభాకర్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న ఆయన అతన్ని పరామర్శించి అతని ఆరోగ్య యోగక్షేమాలని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కళ్లెపు రాజశేఖర్, మాజీ ఎంపీటీసీ ఆవుల రాములు, మాజీ ఉప సర్పంచ్ నర్సింహ రాములు, లింగమూర్తి, గుటుకుల సంపత్, జన్ను రాజశేఖర్, యాకయ్య, సదానందం, కుండె రవి, తదితరులు పాల్గొన్నారు.

### మృతుడి కుటుంబానికి పరామర్శ

**పాలకుర్తి,ఫిబ్రవరి 28(జనంసాక్షి):** మండలంలోని గుడికుంటతండాకు చెందిన మాజీ సర్పంచ్ బానోతు యాకూబ్ తండ్రి బాలు అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందగా, జిల్లా రైతు సమన్వయ కమిటి సభ్యుడు జరుపుల బాలు, ఎఫ్ఎస్సీఎస్ మాజీ చైర్మన్ అడ్డూరి మాధవరావు సందర్శించి మృత దేహంపై పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా బాలు మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరనిలోటన్నారు.

## బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్‌లో ఘనంగా నేషనల్ సైన్స్ డే వేడుకలు

**భూపాలపల్లి, ఫిబ్రవరి 28 (జనం సాక్షి):** భూపాలపల్లి పట్టణంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ లో నేషనల్ సైన్స్ డే ను పురస్కరించుకొని విజ్ఞాన ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులందరూ కొత్త కొత్త ఆలోచనలతో ప్రాజెక్టులు తయారుచేసి ప్రదర్శించారు. ప్రిన్సిపాల్ ఎన్. రాజేష్ కుమార్ , తల్లిదండ్రులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అందరూ భారత శాస్త్రవేత్త ఐన సి.వి. రామన్ చిత్రపటానికి పూలమాల సమర్పించి, జ్యోతి ప్రజ్వలనతో విజ్ఞాన ప్రదర్శనను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ భారత భౌతిక శాస్త్రవేత్త సి.వి. రామన్ ఇదే రోజున రామన్ ఎఫెక్ట్ కనుగొన్నందుకు నోబెల్ పురస్కారం స్వీకరించడం జరిగింది. కాబట్టి భారత ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28 ని జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటున్నాం అని ఈ సందర్భంగా తెలియజేశారు. అతని ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులందరూ కొత్తకొత్త ఆలోచనలతో కొత్త కొత్త విషయాలు కనుక్కొని భారత అభివృద్ధికి పాటుపడాలని



ఆశిస్తూ, ఈ ప్రదర్శనకు విచ్చేసిన తల్లిదండ్రులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులు చూపరులను ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ విజ్ఞాన ప్రదర్శనకు నర్సరీ నుండి మొదలుకొని 9వ తరగతి విద్యార్థుల వరకు ఎంతో ఉత్సాహంగా పాల్గొని ఈ దినోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.

## నిర్దేశిత సమయంలో సీఎంఆర్ లక్ష్యం పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ అశోక్ కుమార్
- రైస్ మిల్లుల అకస్మిత తనిఖీ

**గణపురం, ఫిబ్రవరి 28( జనం సాక్షి):** మండల పరిధిలోని రైస్ మిల్లులలో శుక్రవారం లక్ష్మి గణపతి ఇండస్ట్రీస్ గణపురం, బుర్రకాయల గూడెం జానకిరామ్ ఆగ్రో ఇండస్ట్రీస్ లో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్ తో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. 2023-24 సీజన్‌కు



సంబంధించిన రబీ, 2024-25 ఖరీఫ్ సీఎంఆర్‌ను నిర్ణీత సమయ పరిమితిలో పూర్తి చేయాలని స్పష్టంగా సూచించారు. మిల్లర్లను నిరంతర పర్యవేక్షణ చేస్తూ రబీ, ఖరీఫ్ సీఎంఆర్ డెలివరీ ప్రక్రియను వేగవంతం చేయాలని, లేకపోతే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అధికారులు, మిల్లర్లు సమన్వయంతో పని చేసి, నిర్దేశిత గడువులోపు సి ఎం ఆర్ లక్ష్యాన్ని పూర్తిచేయాలని ఆయన అన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**చెన్నారావుపేట, ఫిబ్రవరి 28(జనం సాక్షి):** జల్లి గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు, మండల విద్యాశాఖ అధికారి బి సరళ అధ్యక్షతన జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో



సైన్స్ ఉపాధ్యాయులు నాగేశ్వర చారి, వెంకటేశ్వరరావులు విద్యార్థుల చేత సైన్స్ ప్రదర్శింపజేశారు. అలాగే విద్యార్థులచే రంగోలి కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులతో పాటు బీఈడీ ట్రైనింగ్ టీచర్స్ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జగన్మోహన్, నాగేశ్వర చారి, వెంకటేశ్వరరావు, సరిత, అశోక్, శైలజ, అనిత, బిక్షపతి, సుభాష్, పద్మావతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల తనిఖీ

**పర్వతగిరి,ఫిబ్రవరి 28,(జనంసాక్షి) :** మండలంలోని గోపన పల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న నూతన రోడ్డు నిర్మాణం పనిని



ఎంపీడీఓ మాలోత్ శంకర్ నాయక్, ఎంపీవో పాక శ్రీనివాస్ పరిశీలించారు. పని చేస్తున్న కూలీల హాజరును తనిఖీ చేశారు. అనంతరం ఎంపీడీఓ మాలోత్ శంకర్ నాయక్ కూలీలతో మాట్లాడుతూ రోజురోజుకూ ఎండలు పెరుగుతున్నందున ఉదయం 7 గంటలకు పనులు మొదలు పెట్టాలని,కొలతల ప్రకారం పని చేయాలని సూచించారు. అలాగే పనిని నాణ్యతతో చేయాలని తెలిపారు. అనంతరం గ్రామంలో ఉన్న నర్సరీ ని సందర్శించి ఖాళీగా ఉన్న బాగ్స్ లలో నారు లేదా విత్తనాలు పెట్టాలని,వానసేవక్ ప్రతి రోజూ ఉదయం 7 లోపు సాయంత్రం 5 తరువాత నీళ్లు పట్టాలని,ప్రతి ఒక్క బ్యాగ్ లో మొక్కలు ఖచ్చితంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మాలోత్ శంకర్ నాయక్,ఎంపీఓ పాక శ్రీనివాస్,ఏపిఓ సుశీల్,ఈసీ రాజు,క్లస్టర్ టెక్నికల్ అసిస్టెంట్ సురేష్,టి ఏ స్రవంతి,పంచాయతీ కార్యదర్శి పాషా,ఫీల్డ్ అసిస్టెంట్ ఐలయ్య, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశావర్కర్లు,కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# కివి పబ్లిక్ స్కూల్లో సైన్స్ అండ్ కల్చరల్ ఎగ్జిబిషన్

**వరంగల్ ఈస్ట్, ఫిబ్రవరి 28 (జనంసాక్షి) :** కరీమాబాద్ ప్రాంతంలో గల కివిపాఠశాలలో సైన్స్ అండ్ కల్చర్ ఎగ్జిబిషన్ చాలా ఘనంగా జరిగింది విద్యార్థులు తయారు చేసిన 200 ఎగ్జిబిట్స్ని ప్రదర్శించడం జరిగింది విద్యార్థులు ప్రదర్శించిన ఆలోచింపజేసే విధంగా ఎంతో సృజనాత్మకతతో ఉన్నాయి స్మార్ట్ బోర్,మల్టీ పర్పస్ అగ్రికల్చరల్ టూల్, వెజిటబుల్ వేస్ట్ మేనేజ్మెంట్,సముద్ర నీటి శుద్ధి విధానం, కల్లు గీత కార్మికుల కోసం పాం ట్రెపెర్ స్మార్ట్ సెలైన్ స్టాండ్,స్మార్ట్ సింక్,స్మార్ట్ బస్,పండుగల విశిష్టత తెలిపేలా మన పండుగలు సంప్రదాయాలు పాఠశాల ప్రిన్సిపల్ దాసి సతీష్ మూర్తి మాట్లాడుతూ పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను మరియు సృజనాత్మకతను



వెలికి తీసేలా లాంటి సైన్స్ ఫెయిర్లు ఉపయోగపడతాయని తెలియజేశారు పిల్లలకు సైన్స్ పట్ల,వారి రోజువారి జీవితంలో సైన్స్ ఉపయోగపడేలా సైన్స్ ఉపయోగించుకోవడం ఎలా అనేది కూడా అర్థమవుతుంది అని తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ వైస్ ప్రిన్సిపాల్ అన్నదేవర గ్రామంలో అధ్యాపక బృందం దివ్య మంజుల స్వాతి, రవి తేజ పాల్గొన్నారు.





# అరవింద పబ్లిక్ స్కూల్లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**వరంగల్ ఈస్ట్, ఫిబ్రవరి 28 (జనంసాక్షి) :**వరంగల్ నగరంలోని 42 వ డివిజన్ రంగశాయిపేటలో గల అరవింద పబ్లిక్ స్కూల్లో ప్రిన్సిపాల్ పంచకం రమాదేవి ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన పాఠశాల కరస్పాండెంట్ పంచకం నర్సయ్య విద్యార్థులు తయారుచేసిన వివిధ సైన్స్ ఎగ్జిబిట్లను తిలకించి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో పంచకం నర్సయ్య మాట్లాడుతూ సైన్స్ లేనిది జీవితం లేదని, ఆధునిక ప్రపంచంలో మనిషి నెగ్గాలంటే సైన్స్ కావాలని అన్నారు. ప్రముఖ భౌతిక శాస్త్ర పరిశోధకుడు, నోబెల్ బహుమతి గ్రహీత, భారతరత్న చంద్రశేఖర్ వెంకట రామన్ తను కనుగొన్న రామన్ ఎఫెక్ట్ పరిశోధనా ఫలితాన్ని 1928 ఫిబ్రవరి 28న ధ్రువీకరించాడు. భారత ప్రభుత్వం 1987వ సంవత్సరము నుండి ఫిబ్రవరి 28న జాతీయ సైన్సు దినోత్సవాన్ని జరుపుతున్నదని తెలిపా



రు. సివి రామన్ తన మేధో శక్తితో ఎన్నో ప్రతిష్టాత్మక పరిశోధనలు చేసి భారతదేశ కీర్తిని అంతర్జాతీయ స్థాయిలో నిలిపాడు అని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు జాతీయ సైన్స్ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీలు అశ్విని, నర్మద, దివ్యశ్రీ, రజిత, సుస్మిత, స్పందన, సిమ్రాన్, ఆఫ్రీన్, స్వప్న, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

◆ కట్కూరి దేవేందర్ రెడ్డి

**పరకాల రూరల్, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** పరకాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఐక్యతతో కలిసి పనిచేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ పరకాల మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం రోజున పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశానుసారం మండలంలోని పోచారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్వసభ్య సమావేశం గ్రామ కమిటీ అధ్యక్షులు నీరటి అశోక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోచారం గ్రామంలో పలు అభివృద్ధి పనులకై 5 కోట్ల రూపాయలు మంజూరయ్యాయని తెలిపారు. గ్రామంలో 708 మందికి 51లక్షల 19వేయిల రైతు ఋణ మాఫీ జరిగిందని, 443 మందికి 2కోట్ల 97లక్షలు రైతు భరోసా పథకం ద్వారా లబ్ది పొందారన్నారు. 256 ఇండ్లకు 7లక్షల 70వేయిల రూపాయలతో గృహ జ్యోతి పథం ద్వారా ఉచిత విద్యుత్, మహాలక్ష్మి పథం 268 మహిళలకు ?500/- రూ:లకు గ్యాస్ పంపిణీ, కల్యాణ లక్ష్మి-షాదిముబారక్ పథం ద్వారా 14మందికి 14లక్షల 2వేయిలు మంజూరు, సీఎంఆర్ఎఫ్ 11 మందికి 3లక్షల 13వేయిలు మంజూరు, ఒక్కరికీ ఎల్ ఓ సి రెండు లక్షలు



రూపాయలు మంజూరు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 59 మందికి మంజూరు,317 ఇందిరమ్మ ఇళ్లు, 31 మందికి రేషన్ కార్డులు మంజూరు ఇవికాక మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, మహిళా సంఘాలకు రుణాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనతికాలంలోనే ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేసిందని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్ళాలని సూచించారు. దేశంలోనే ప్రథమంగా కులదనన జరిపి ఎస్సీ వర్గీకరణ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ దాసరి బిక్షపతి, సమన్వయ కమిటీ సభ్యులు అల్లం రఘు నారాయణ, నలుబోలు కృష్ణయ్య ,బొజ్జం రమేష్, పల్లె బోయిన శ్రీనివాస్, కొత్తపల్లి రవి, కొలిపాక చందు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# హైస్కూల్ విద్యార్థులకు టెన్త్ టాలెంట్ టెస్ట్

**మహదేవపూర్, ఫిబ్రవరి 28 (జనంసాక్షి) :** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మహదేవపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో మహదేవపూర్ జెడ్పీ హైస్కూల్ విద్యార్థులకు టెన్త్ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగిందని ఎస్ఎఫ్ఐ మాదాపూర్ మండల కమిటీ సభ్యురాలు ఆయుషా సన అన్నారు. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ మహదేవపూర్ మండల కమిటీ సభ్యులు అయిషా సన మాట్లాడుతూ. ప్రతి సంవత్సరం లాగానే పదవతరగతి విద్యార్థిని. విద్యార్థులకు ఈ సంవత్సరం a ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్ నిర్వహించండంజరిగిందని మండలవ్యాప్తంగా టాలెంట్ నిర్వహించిన తర్వాత మండలం నుంచి టాఫ్ టెన్ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను సెలెక్ట్ చేసి బహుమతులు అందజేయడంజరుతుందన్నారు. అదేవిధంగా విద్యార్థులందరూ కూడా అధిక సంఖ్యలో పాల్గొని టాలెంట్ టెస్ట్ ని విజయవంతం చేయాలని వారుకోరారు. విద్యార్థుల్లోనే సృజనాత్మకతను వెలికి తీయడమే ఎస్ఎ



ఫ్ఐ యొక్క లక్ష్యం అని వారు కొనియాడారు. నిరంతరం విద్యారంగ సమస్యల పైన కృషి చేస్తున్న ఎస్ఎఫ్ఐ ప్రతి సంవత్సరం పదవ తరగతి విద్యార్థులకు ప్రతిభా పరీక్షలు కూడా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందనిసందర్భంగా తెలియజేశారు. ఆలాగే భవిష్యత్తులో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యల పైన అనేక మైనటువంటి పోరాటాలు కార్యక్రమాలు చేస్తామని తెలియజేశారు.

# తాటికొండ శివాలయంలో ఘనంగా శివపార్వతుల కళ్యాణం

**స్టేషన్ ఘన్పూర్, ఫిబ్రవరి 27 : (జనంసాక్షి)** :మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని తాటికొండ గ్రామంలో రామలింగేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించా రు. ఉదయం నుండి రాత్రి వరకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజ నిర్వహించి, అభిషేకంలో పాల్గొన్నారు. బుధవారం రాత్రి శివరాత్రి ఉత్సవాలు, శివపార్వతులకళ్యాణం దాత బేతి రాజిరెడ్డి ఆధ్వర్యం లో ఆలయంలో శివ పార్వతుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో అర్చకుడు జీడి కంటి వరుణాచార్యులు, శివా లయ పూజారి రవి, ఆలయ చైర్మన్ బేతి రత్నాకర్ రెడ్డి,దాత భేతి రాజిరెడ్డి, పోకల నారాయణ, మధుసూదన్ రెడ్డి,కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు రాపోలు శివ చరణ్ రెడ్డి, కుంబోజి రాములు, కీసర రాంరెడ్డి, ఐలోని సుధా కర్, చల్ల సంపత్ రెడ్డి, కోరుకొప్పుల మహేందర్, పర్శ రాజు, కాయితి సత్తి రెడ్డి, సుదర్శన్, శంకర్, పోకల నరేష్, వీరస్వామి, గణ పురం రాజేందర్,మల్లారెడ్డి, మల్లేష్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.





# మానవ మనుగడకు సైన్స్ మూలం

◆ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రుక్సానా

**భూపాలపల్లి, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** మానవ మనుగడకు సైన్స్ మూలాధారం అని భూపాలపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ రుక్సానా మొహమ్మద్ తెలియజేశారు. జాతీయ సైన్స్ డేను పురస్కరించుకొని కళాశాల కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్ శాఖా వారు ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి హాజరైన ప్రిన్సిపాల్ విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ ఆధునిక ప్రపంచంలో విస్తరిస్తున్న పెనుమార్పులకు శాస్త్ర సాంకేతిక రంగాల పురోగతి ప్రధాన కారణమని అలాంటి సైన్సును సానుకూల పద్ధతిలో వినియోగించుకోవడం ద్వారా మానవాళి అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని అన్నారు. కంప్యూటర్ సైన్స్ అధ్యాపకులు దేవేందర్, సమీరాల ఆధ్వర్యంలో క్విజ్ కార్యక్రమాలను నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సమావేశంలో పాల్గొన్న అధ్యాపకులు జాతీయ సైన్స్ డేను ఉద్దేశించి మాట్లాడుతూ సాంకేతిక విప్లవం లాభాలను, నష్టాలను గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమం అనంతరం క్విజ్ విజేతలకు బహుమతులను అందజేశారు . ఈ కార్యక్రమంలో అధ్యాపకులు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# విశ్వబ్రాహ్మణ చల్లగరిగ గ్రామ కమిటీ అధ్యక్షులుగా శ్రీనివాస చారి

**చిట్యాల, ఫిబ్రవరి 28 (జనంసాక్షి) :** శ్రీ విశ్వబ్రాహ్మణ చల్లగరిగ గ్రామ కమిటీ అధ్యక్షులుగా సిద్దోజ శ్రీనివాస చారిని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల అధ్యక్షులు మొగులోజు భగవతా చారి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శృంగారపు రంగాచారి తెలిపారు. ఉపాధ్య క్షులుగా సిద్దోదు షణ్ముఖ చారి,ప్రధాన కార్యదర్శిగా సిద్దొజుమురళి, సహాయకార్యదర్శి పోతు గంటి సుధాకర్ , కోశాధికారి సిద్దోజ్ వీరాచారి, గౌరవాధ్యక్షులు కందుకూరి కృష్ణమూర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్ వెలకంటి నరేష్, సలహాదారులుగా సిద్ధోజు బ్రహ్మాచారి, పోతుగంటి ఆనందచారి,సిద్దోజు రాంబ్రాహ్మాచారి,పోతుగంటి ఆయన వెంకన్న, తంగేళ్లపల్లి రవీంద్ర చారిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల అధ్యక్షులు మొగులోజు భగవతా చారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రమౌళి , ముల్కోదు రమేష్ చారి, సహాయ కార్యదర్శి,మొగులూరు అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# మదర్స్ ల్యాండ్ హైస్కూల్లో సైన్స్ డే సంబరాలు

**నర్సంపేట,(జనంసాక్షి) :** నర్సంపేట పట్టణంలోని మదర్స్ ల్యాండ్ హైస్కూల్లో సైన్స్ డే సందర్భంగా వ్యాసరచన, ఉపన్యాస, క్విజ్ సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమాలను చాలా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల చైర్మన్ పాసికంటి రమేష్, ప్రిన్సిపల్ నవితలు సివి రామన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు అందరూ తోటి విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ఎగ్జిబిట్స్ ని తిలకించారు. అనంతరం వ్యాసరచన పోటీలు, ఉపన్యాస పోటీలు, మరియు క్విజ్ పోటీలను నిర్వహించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థి విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# లింగ సమానత్వంపై అవగాహన కార్యక్రమం



**నడికూడ, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** సమాజంలో లింగ వివక్షత, హింసలను ఆడపిల్లలు ధైర్యంగా ఎదుర్కోనే శక్తి సామర్థ్యాలు, ఆత్మసె ్థర్యాన్ని పెంపొందించుకోవాలని జిల్లా మహిళా సాధికారత జెండర్ స్పెషలిస్ట్ వన్నం స్వర్ణలత అన్నారు. శుక్రవారం రోజున మండలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో భేటి బచావో భేటి పడావో దశాబ్ది ఉత్సవాల సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అచ్చ సుదర్శన్ అధ్యక్షతన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వర్ణలత మాట్లాడుతూ మగ పిల్లలు ఆడపిల్లలని గౌరవించాలని, వారికి ఏదైనా సమస్య ఉంటే అండగా నిలవాలన్నారు. ఆడ, మగ అనే తేడా చూడకుండా చిన్నతనం నుంచి మంచి విలువలు నేర్చుకొని భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగాలన్నారు. ఆడపిల్లల పైన స్త్రీల పైన జరుగుతున్న దాడులు వారికి ఉండవలసిన హక్కుల గురించి పాఠశాల విద్యార్థులకు వివరించారు. ఉమెన్ హెల్ప్ లైన్ 181, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 గురించి వివరించారు. లింగ సమానత్వం, వివక్షత ,లైంగిక నేరాల నుంచి పిల్లల్ని రక్షించే చట్టం ,సేఫ్ టచ్, అన్ సేఫ్ టచ్ గురించి పిల్లలకు వివరించారు. అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థినిల చేత ప్లాంటేషన్ డ్రైవ్ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత జెండర్ స్పెషలిస్ట్ మెరుగు మానస, పాఠశాల ఉపాధ్యాయులు లకావత్ దేవా, బత్తుల రవీందర్, అంగన్వాడీ టీచర్లు భీముడి లక్ష్మి, నందిపాటి సంధ్య, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# వాటర్ సప్లై ఎలక్ట్రిషన్ స్టాక్ రిజిస్టర్ ఆకస్మిక తనికి



**భూపాలపల్లి, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కార్యాలయాలను వాటర్ సప్లై , ఎలక్ట్రిషన్ స్టాక్ రిజిస్టర్లను, మెటీరియల్స్ను సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్లను మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేసి స్టాక్ రిజిస్టర్ మెయింటెనెన్స్ సరిగా ఉండాలని, విధులు సరిగా నిర్వర్తించాలని పట్టణంలో వీధి దీపాల అంతరాయం ఉండకుండా ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయాలని అదేవిధంగా రానున్న వేసవికాలంలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఉండుటకు ఎప్పటికప్పుడు వాటర్ లీకేజీలు లేకుండా వెంటనే మరమ్మత్తులు చేపించాలని మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ బి మానస వాటర్ ఎలక్ట్రిషన్ సిబ్బందికి సూచించారు. పట్టణంలోని వార్డు నెంబర్ 4,23 (రాజీవ్ నగర్, కారల్ మార్క్స్ కాలనీ)లలో రానున్న వేసవికాలం దృష్ట్యా నీటి సరఫరా అయ్యే క్రమంలో ఇంటింటికి తిరుగుతూ ప్రతిరోజు నీటి సరఫరా సరిగా వస్తుందా లేదా అని ఆయా వార్డు ప్రజలను అడుగుతూ ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని, అదేవిధంగా నీటిని వృధా చేయకుండా ట్యాపు ఆఫ్ చేసుకోవాలని, వేసవి కాలంలో నీటి సమస్య రాకుండా, ప్రజలు ఇబ్బందులు పడకుండా ఒక్కొక్క వ్యక్తికి 135 లీటర్ల నీటిని మాత్రమే సరఫరా చేయు విధంగా చర్యలు తీసుకోవాలని బి మానస మున్సి పల్ అసిస్టెంట్ ఇంజనీర్ సూచించారు.

# హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ ఉపాధ్యక్షులుగా ననుమాస కర్ణాకర్





**చెన్నారావుపేట, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ (టు సర్వ్ ద సొసైటీ) ఉపాధ్యక్షులుగా పాత ముగ్దుంపురం గ్రామానికి చెందిన ననుమాస కర్ణాకర్ నియమితులయ్యారు. గతంలో కార్యవర్గ సభ్యునిగా, సంయుక్త కార్యదర్శిగా, ప్రచార కార్యదర్శిగా వివిధ హోదాల్లో పనిచేసిన ననుమాస కర్ణాకర్ను. ఫౌండేషన్కు ఉపాధ్యక్షులుగా నియమించినట్లు హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ అధ్యక్షులు వేములపల్లి రాజు తెలిపారు. చెన్నారావుపేటలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యవర్గ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. పాత ముగ్దుంపురం గ్రామ ఉప సర్పంచ్గా గతంలో పనిచేసిన కర్ణాకర్ ఒకవైపు క్రియాశీలక రాజకీయాల్లో పనిచేస్తూనే, మరోవైపు సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నట్లు తెలిపా రు. అందుకే ననుమాస కరుణాకర్ను హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్కు ఉపాధ్యక్షునిగా నియమించినట్లు వెల్లడించారు. అదే క్రమంలో చెన్నారావుపేట గ్రామానికి చెందిన దొంతి సంతోష్ గౌడ్ను ఫౌండేషన్కు కార్యదర్శిగా నియమించినట్లు అధ్యక్షులు వేములపల్లి రాజు తెలిపారు. చెన్నారావుపేట గౌడ సంఘం ప్రధా న కార్యదర్శిగా, అడ్తి వ్యాపారిగా సుపరిచి తుడైన దొంతి సంతోష్ హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వరి స్తూ వివిధ కార్యక్రమాల్లో క్రి యాశీలక పాత్ర పోషిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలోనే దొంతి సంతోష్ను కార్యదర్శిగా నియ మించి కీలక బాధ్యతలు అప్ప గించినట్లు తెలిపారు. ఈ కార్యవర్గ సమావే శంలో ఉపాధ్యక్షులు వరంగంటి సంతోష్ కు మార్, కోశాది ,కారి నూనె సతీష్, వర్కింగ్ ప్రెసిడెంట్ చెవ్వ రాజేంద్రప్రసాద్, సంయుక్త కార్యదర్శి సంకటి రాజేంద్ర ప్రసాద్, ముఖ్య సలహాదారులు ఈగ సత్యనారాయణ, కుండె మల్ల య్య, గొడిశాల మల్లయ్య, కార్య వర్గ స భ్యులు బొనగాల శ్రీనివాస్, పోతు అశోక్, తాళ్ల పల్లి రమేష్, పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందిన కార్మికులకు ఘన సన్మానం



**భూపాలపల్లి, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** భూపాలపల్లి ఏరియా కేటీకే ఓసి 3 కార్మికుడు గత 60 సంవత్సరాలుగా సింగరేణి ఉద్యోగంలో పనిచేసీ శుక్రవారం పదవి విరమణ పొందిన టి భాస్కర్, హాలర్ ఆపరేటర్ ఎండి యూసుఫ్లను ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రెటరీ విజేం దర్, ఫిట్ సెక్రటరీ ఎల్ శంకర్లు వారిని శాలువాతో ఘనంగా సన్మా నించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ జగత్ రావు, సలహాదారు శ్రీనివాస్, వర్క్ మేన్ ఇన్స్పెక్టర్ అజయ్ కుమార్, హరీష్, రాజు నాయ క్, టెంపుల్ కమిటీ చైర్మన్ జనగా రావు శంకర్, టింబర్ మెన్ లింగయ్య, ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.

**కేటీకే 5లో పదవి విరమణ పొందిన కార్మికునికి సన్మానం**

కే టి కే -5 ఇంక్లైన్ గని ఆవరణంలో తుమ్మ టి రఘోత్తం రెడ్డి ఫ్యాన్ ఆపరేటర్ గా పనిచేస్తూ సింగరేణిలో 61 సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకుని శుక్రవారం పదవి విరమణ పొందుతున్న ఆయనకు ఏఐటయూసీ ఆధ్వర్యంలో ఫిట్ సెక్రటరీ దోర్నాల తిరుపతి ఘనంగా శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సహాయ కార్యదర్శి ఎండి ఆసిఫ్ పాషా మాట్లాడుతూ. వారి శేష జీవితం సుఖ శాంతులతో గడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ సత్తి, యు. కుమారస్వామి,కే.తిరుపతిరెడ్డి, టి. రమేష్, బి. శ్రీనివాస్,ఎండి . హసన్, ఎండి. సర్వర్ మియా,పి. శ్రీనివాస్, జగన్, రాజేష్, దినేష్ ,అంజి, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి బాలరాజుకు సన్మానం



**బచ్చన్నపేట ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** ఇటీవల కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట మండల కమిటీలో ఉపాధ్యక్షులుగా నియామకం అయిన తమ్మడపల్లి గ్రామా నికి చెందిన మట్టి బాలరాజును. మండల అధ్యక్షులు నూకల బాలరెడ్డిని. సిద్దేశ్వర దేవస్థాన డైరెక్టర్ కాశిరెడ్డి శ్రీనివాసరెడ్డిని తమ్మడపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ తరపున శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మాకు పదవులు రావాలని సహకరించిన నాయకులకు జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు దాసరి శ్రీనివాసరెడ్డి. మూల రాజిరెడ్డి,మేకల రమేష్, గోలకొండ నాగరాజు, పిల్లి సువర్ణ , చందు,లింగారెడ్డి,మధ్కర్ విజయ్,నర్సయ్య,గణేష్,సిద్దయ్య,బుచ్చిరెడ్డి కిష్టయ్య, భాస్కర్, యాదగిరి,యాదయ్య పరమేష్, మానుపాటి రమేష్, లక్షమ న్,,శ్రీధర్ రెడ్డి, క్రాంతి, రామచంద్రం పాల్గొన్నారు.

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలు



**బెల్లంపల్లి, ఫిబ్రవరి 28, (జనంసాక్షి) :** బెల్లంపల్లి పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో శుక్రవారం జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భారత శాస్త్రవేత్త డాక్టర్ సీవీ రామన్ ఘనతను స్మరించుకుంటూ, విద్యార్థులకు శాస్త్రానికి సంబంధించిన అవగాహన పెంచే ఉద్దేశ్యంతో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శాస్త్రీయ ప్రదర్శనలను ప్రదర్శించి, వివిధ ప్రయోగాలు చేసి, తమ ప్రతిభను చాటారు. ముఖ్య అతిథిగా హాజరైన స్కూల్ డైరెక్టర్ రవి ప్రసాద్ మాట్లాడుతూ శాస్త్ర విజ్ఞానం మన అభివృద్ధికి మార్గదర్శిగా నిలుస్తుందన్నారు. విద్యార్థులు కొత్త ఆవిష్కరణలను సాధించాలని, పరిశోధనా తత్వాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. శాస్త్రంలోని విభిన్న అంశాలపై నిర్వహించిన క్విజ్, పోటీలు విద్యార్థులను ఆకట్టుకున్నాయి. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ వేడుకల్లో స్కూల్ ప్రిన్సిపాల్ ఎం రాజా రమేష్, సైన్స్ ఉపాధ్యాయులు ఎస్ వెంకటరెడ్డి, కే అపర్ణ, కె అలేఖ్య, డి సాయి సంజన, పి శ్రావణ, వి అపర్ణ, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం సద్వినియోపరచుకోండి

◆ **డాక్టర్ నవత. కిరణ్**



**నర్సంపేట, ఫిబ్రవరి 28 (జనంసాక్షి) :**నర్సంపేట పట్టణంలోని జనని హాస్పిటల్లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని నర్సంపేట డివిజన్ సంబంధించిన ప్రజలు ఉపయోగించుకోవాలని డాక్టర్ నవత. కిరణ్ . ఒక ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ హాస్పటలు స్థాపించి పది సంవత్సరాలు అవుతుందని ఆ సందర్భంగా ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వారి పేర్కొన్నారు. గర్భిణీ స్త్రీలకు పరీక్షలు సంతాన సమస్యలు తెల్లబట్ట ఎర్రబట్ట గర్భసంచి సమస్యలు పిసిఒడి రొమ్ము సమస్యలు మెనోపాస్ సమస్యలున్న మరియు ఉచిత వైద్యం చేయబడునని వారు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మార్చి రెండో తారీకు ఆదివారం ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వారు అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు వారు తెలిపారు. చాలా మంది కిమందికి బీదవారికి ఉచితంగా వైద్యం అందిస్తున్నట్లు ఈ సందర్భంగా వారు తెలిపారు.

# విజయ హైస్కూల్లో ఘనంగా నేషనల్ సైన్స్ డే వేడుకలు



**నిర్మల్ బ్యూరో, ఫిబ్రవరి28,(జనంసాక్షి) :** స్థానిక విజయ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జాతీయ సైన్స్ డే వేడుకల సందర్భంగా నోబెల్ గ్రహీత సర్ సి.వి. రామన్ ఆవిష్కరించిన రామన్ ఎఫెక్ట్ గురించి తెలియజేస్తూ సి.వి. రామన్ భారతదేశ మొట్టమొదటి విద్యావేత్తగా అతి తక్కువ ఖర్చుతో రామన్ ఎఫెక్ట్ డిస్కవరీ ఫిబ్రవరి 28న 1928 సంవత్సరంలో చేయడం జరిగిందని. ఈరోజు నేషనల్ సైన్స్ డే గా జరుపుకోవడం జరుగుతుందని పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన ఆటపాటలు ఉపన్యాసాలు సైన్స్ పైన అవగాహన కల్పించేలా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మంచిరాల నాగభూషణం మాట్లాడుతూ సి వి.రామన్ యొక్క ఆవిష్కరణ గురించి తెలియజేస్తూ అతను జాతికి చేసిన సేవలు గురించి కొనియాడుతూ రిఫ్లెక్షన్ , రి ఫ్రాక్షన్ , అబ్జార్షన్ గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు , విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే కాంగ్రేస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం



**పరకాల, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి కృషి చేస్తుందని, వారి అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందని కాంగ్రేస్ పార్టీ నాయకులు తెలిపారు. శుక్రవారం రోజున పరకాల శాసన సభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశానుసారం పరకాల పట్టణంలోని 1,2,3 వార్డులలో కాంగ్రేస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ అధ్యక్షతన కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి, పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని మహిళలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, గృహ అవసరాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు గ్యాస్ సబ్సిడీని అందించిందని తెలిపారు. రైతుల కోసం ఏకకాలంలో 2 లక్షల రూపాయల రుణమాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ ఇచ్చి రైతులను ప్రోత్సహిస్తుందని తెలిపారు. కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల కోసమే 55 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని తెలిపారు. వ్యవసాయ భూమి లేని రైతు కూలీల కోసం ఆత్మీయ భరోసాను అందించి, రైతు కమిషన్ ఏర్పాటు చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రేస్ పార్టీ ప్రభుత్వం అని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా కులగణన చేసి దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. సమన్యాయం కోసం ఎస్సీ వర్గీకరణ చేసి, వెనుకబడిన కులాలకు బీసీ కమిషన్ ఏర్పాటు చేసి సామాజిక న్యాయాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం పాటించిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఒంటేరు రామ్మూర్తి, మాజీ కౌన్సిలర్లు మడికొండ సంపత్ కుమార్, ఒంటేరు సారయ్య, పోరండ్ల సంతోష్, కుంకుమేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ కొలుగురి రాజేశ్వర రావు,పరకాల పట్టణ కాంగ్రేస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు సోదా రామకృష్ణ, పావుశెట్టి వెంకన్న,చందుపట్ల రాఘవరెడ్డి, దార్న వేణుగోపాల్,దుబాసి వెంకటస్వామి,బండి సదానందం, ఎండి రంజాన్ అలీ ,నల్లెల్ల అనిల్ కుమార్, , పసుల రమేష్, చిన్నాల గోనాథ్, బుర్ర రాజమౌళి, వార్డు కమిటీ సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ



**నిర్మల్ బ్యూరో, ఫిబ్రవరి28,(జనంసాక్షి) :** గోపాలరావ్ పాటిల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల భైంసాలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ రఘునాథ్ మాట్లాడుతూ 28 ఫిబ్రవరి 1928న భారతీయ భౌతిక శాస్త్రవేత్త సర్ సివి రామన్ రామన్ ప్రభావాన్ని కనుగొన్నందుకు గుర్తుగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటారన్నారు. ప్రజల దైనందిన జీవితంలో ఉపయోగించే సైన్స్ ప్రాముఖ్యత గురించి సందేశాన్ని వ్యాప్తి చేయడానికి జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటారు. మానవ సంక్షేమం కోసం సైన్స్ రంగంలో అన్ని కార్యకలాపాలు, ప్రయత్నాలు, విజయాలను ప్రదర్శించడానికి. సైన్స్ రంగంలో అభివృద్ధికి అన్ని అంశాలను చర్చించడానికి కొత్త టెక్నాలజీలను అమలు చేయడానికి ఇది జరుపుకుంటారన్నారు.. భారతదేశంలో శాస్త్రీయ దృక్పథం ఉన్న పౌరులకు అవకాశం కల్పించడానికి. ప్రజలను ప్రోత్సహించడంతో పాటు సైన్స్ మరియు టెక్నాలజీని ప్రచుర్యంలోకి తీసుకురావడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాయని వారన్నారు ఈ సందర్భంగా కళాశాలలో సైన్స్ మ్యూజియంలో మరియు సైన్స్ పరికరాలను పరిచయం చేస్తూ విద్యార్థులకు వివిధ రకాల స్పెస్మెన్స్ ను స్లైడ్ లను అవగాహన చేస్తూ వారికి వేద పోటీలను నిర్వహించి బహుమతులను అందించారు ఈ కార్యక్రమంలో డా సంతోష్ కుమార్. జి కిషన్, శ్రావణ్య అర్చియా మజర్ , ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ ఆరె రాజు ,డా ఓం ప్రకాష్ , భీమ్ రావ్ యు రవికుమార్ డా పిజి రెడ్డి డా శంకర్ , అధ్యాపకులు విద్యార్థులు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలని వినతి



**బెల్లంపల్లి, ఫిబ్రవరి 28, (జనంసాక్షి) :** ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఎంసీపీఐయూ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా ఎంసిపిఐయూ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలు తెలంగాణ ప్రజలను నిర్బంధ విధానాలతో స్వేచ్ఛ స్వాతంత్రాలను హరించి ప్రశ్నించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేసే స్వేచ్ఛ వాతావరణం లేకుండా చేసిన బిఆర్ఎస్ పార్టీని రాష్ట్ర ప్రజలు ఓడించి కాంగ్రెస్ కు పట్టం కట్టారని అన్నారు. కేసిఆర్ రాష్ట్ర ఖజానాను దివాలా తీయించి మిగులు బడ్జెట్టు ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని అనేక సభల్లో చెబుతూనే దివాలా తీసిన రాష్ట్ర బడ్జెట్ను దృష్టిలో పెట్టుకోకుండా ప్రజలకు అరచేతులో వైకుంఠ చూపించి ఆరు గ్యారెంటీ లతో పాటు 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని అన్నారు. అధికారంలోకి వచ్చిన మరుక్షణం నుంచి టిఆర్ఎస్ అప్పులపై చేస్తున్న ప్రచారం కన్నా చేసిన ఎన్నికల ఆరు గ్యారెంటీల అమలుపై దృష్టి పెట్టడంలో వైఫల్యం చెందారని అన్నారు. ఈ అవకాశం కోసం కాచుకొని ఉన్న ఫాసిస్ట్ బిజెపి నియంతృత్వ, అవినీతి తిరిగి ప్రజలను మోసం చేయడానికి చేస్తున్న ప్రచారానికి ప్రజా పాలన వైఫల్యమే అన్నారు. ఆరు గ్యారంటీల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోకపోతే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆరెపల్లి రమేష్, బెల్లంపల్లి మండల కార్యదర్శి ఆరెపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా టైలర్స్ డే



**బెల్లంపల్లి, ఫిబ్రవరి 28, (జనంసాక్షి) :**బెల్లంపల్లి పట్టణంలో శుక్రవారం విలియం హెౌ జయంతి సందర్భంగా టైలర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. విలియం హెౌ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి పట్టణ టైలర్స్ వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గెల్లి రాజలింగు మాట్లాడుతూ విలియం హెౌ పుట్టినరోజు సందర్భంగా టైలర్స్ డే కార్యక్రమాన్ని ప్రతియేట నిర్వహిస్తున్నామన్నారు. విలియం హెౌ కుట్టు మిషన్ కనిపెట్టి ఎందరికో జీవనభృతిని అందించిన గొప్ప వ్యక్తి అన్నారు. సమాజంలో మహిళలు సైతం ఆర్థిక సాధికారతను సాధించేందుకు కుట్టు మిషన్ కారణం అన్నారు. కుట్టుమిషన్ యంత్రం నేటిసమాజంలో పురుషులు, మహిళలకు సైతంఎంతగానో ఉపయోగపడిందని, కోట్లది మందికి జీవనాధారం అని అన్నారు. ఈ కార్యక్రమంలో భోగ రాములు, ఉయ్యాల సత్యనారాయణ, ముప్పిడి రమేష్, మలిశెట్టి సత్యనారాయణ, గట్ల శంకర్, మేతరి చంద్రయ్య, దాసరి సుదర్శన్, మడిశెట్టి శ్రీనివాస్, కీర్తి రాజు, నోముల రాజు, దర్జీ కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా సైన్స్ దినోత్సవంలి



**పర్వతగిరి,ఫిబ్రవరి 28,(జనంసాక్షి) :**మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శుక్రవారం రోజు మన దేశం గర్వించే విజ్ఞాన శాస్త్రవేత్త,నోబెల్ బహుమతి గ్రహీత చంద్రశేఖర వెంకట రామన్,రామన్ ఎఫెక్ట్ను పురస్కరించుకొని జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.విద్యార్థిని విద్యార్థులు భౌతికశాస్త్రం,జీవశాస్త్రం సంబంధించి దాదాపు 50 ఎగ్జిబిషన్లను ప్రదర్శించారు.ఈ సందర్భంగా జిల్లా సైన్స్ అధికారి జి శ్రీనివాస్ సందర్శించి విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడారు మనిషి శాస్త్రీయంగా ఎదిగినప్పుడే పరిపూర్ణ జీవితాన్ని అనుభవించగలుగుతాడని అన్నారు. మండల విద్యాశాఖ అధికారి జి లింగారెడ్డి మాట్లాడుతూ ఏ దేశమైతే సైన్స్ పరంగా అభివృద్ధి చెందుతున్న ఆదేశం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని అన్నారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు సైన్స్ ఉపాధ్యాయులు ఏ మనోహర్, డి రవికుమార్, ఎస్ రవీందర్ సిహెచ్ రాజు ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం పనులను
# పరిశీలించిన కలెక్టర్ సత్య శారద



**నర్సంపేట ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** దుగ్గొండి మండలం చాపల బండ గ్రామంలో అధికా రులతో కలిసి మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను శుక్రవారం వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఉపాధి హామీ కూలీలతో మమేకమై ఏమైనా సమస్యలు ఉన్నాయా అంటూ అడిగి తెలుసుకున్నారు. కర్ణాల కుంటలో చేపడుతున్న ఈజీఎస్ పనుల ద్వారా నిర్మిస్తున్న ఫోమ్ ఫండ్ తవ్వకాల పనులను కలెక్టర్ పరిశీలించారు. కూలీలకు సరైన సౌకర్యాలు కల్పించాలని అర్హులందరికీ ఉపాధి పనులు కల్పించాలని ఆదేశించారు. అనంతరం చాపలబండ తండలో ఈజీఎస్ పథకం క్రింద నాగపురి రాజేందర్ అనే రైతు ఎకరం భూమిలో డ్రాగన్ ఫ్రూట్ పంటను పరిశీలించి, సాగు విధానాన్ని తెలుసుకొని జిల్లా కలెక్టర్ ప్రశంసించారు. రాబోయే రోజుల్లో వ్యవసాయ రంగంలో మరింతగా ముందుకెళ్లాలని రైతులకు సూచించారు. ఉపాధి పనులలో ఎవరైనా అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని కలెక్టర్ అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ డి ఒ కౌశల్య దేవి, జడ్పిసిఒ రామిరెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులు విజ్ఞానాన్ని ఆభరణాలుగా ధరించాలి

◆ పాఠశాల డైరెక్టర్ జారికోటే సుభాష్





**ముధోల్,ఫిబ్రవరి 28 (జనంసాక్షి) :** జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలు మండలంలోని శ్రీ అక్షర పాఠశాలలో శనివారం ఘనంగా జరిగాయి. పాఠశాల విద్యా ర్థులు స్వీయ ఆలోచనా ప్రతిభతో విజ్ఞానపరమైన సైన్స్, గణితావిష్కరణలను ప్రదర్శించారు. తరగతుల వారీగా పాఠశాల ఆవరణలో సైన్స్ ఉపాధ్యాయుల పర్యవేక్షణలో చిన్నారులు తయారుచేసిన ప్రాజెక్టులు ప్రదర్శించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల డైరెక్టర్ జారికోటే సుభాష్ ముందుగా శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ సర్ సీవీ రామన్ 1928 ఫిబ్రవరి 28న 'రామన్ ఎఫెక్ట్ ' ఆవిష్కరించిన సందర్భంగా అదే రోజును భారత ప్రభుత్వం జాతీయ విజ్ఞాన దినోత్సవంగా ప్రకటించిందని విద్యార్థులకు వివరించారు. ఆయన పరిశోధనకు 1930లో నోబెల్ బహుమతి కూడా వచ్చిందన్నారు. తమ పాఠశాల విద్యార్థులు కూడా అంతటి ప్రతిభా వంతులుగా తయారై విజ్ఞానాన్ని ఆభరణంగా ధరించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థులకు తోడ్పాటు అందించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు స్థానికులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జిని కలిసిన డిసిసి అధ్యక్షులు



**నిర్మల్ పట్టణం, ఫిబ్రవరి 28 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ని నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు కుచాడీ శ్రీహరి రావు మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం రోజున ఏఐసిసి కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి గా నియమితులై తొలిసారిగా గాంధీభవన్ లోజరుగుతున్న తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సమావేశానికి విచ్చే సిన మీనాక్షి నటరాజన్ని జిల్లా డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలి యజేశారు

# విద్యార్థులకు ఆర్థిక క్రమశిక్షణ చాలా అవసరం

◆ ఎస్బిఐ మేనేజర్ రాజేష్





**శాయంపేట ,ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** శాయంపేట మండల కేంద్రంలోని బాలికల కళాశాలలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆర్థిక క్రమశిక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన శాయంపేట ఎస్బిఐ మేనేజర్ రాజేష్ మాట్లాడుతూ, విద్యార్థి దశ నుండే ఆర్థిక క్రమశిక్షణ చాలా ముఖ్యమని ఈ ఆర్థిక క్రమశిక్షణ రేపటి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తుందని అన్నారు, అదేవిధంగా ప్రతి ఒక్కరూ బ్యాంకు ఖాతాను తీసుకొని పొదుపు చేయాలని, ఇప్పుడు చేస్తున్న ఈ పొదుపే మీ యొక్క భవిష్యత్తు అవసరాల కోసం చాలా ఉపయోగపడుతుందని, ఎవరి దగ్గర చేయి చాపాల్సిన పని ఉండదు అని అన్నారు.అదేవిధంగా ప్రస్తుత సమాజంలో ఆర్థిక నేరాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి వాటి నుండి తస్మాత్ జాగ్రత్త అని విద్యార్థులకు తెలియజేశారు.ముఖ్యంగా అపరిచిత వ్యక్తులు పంపించిన లింక్స్ గాని ఓటీపీలు గాని ఎవరికి షేర్ చేయవద్దని అన్నారు.ఒకవేళ తెలియక సైబర్ నేరాల వలలో పడినట్లయితే వెంటనే గుర్తించి బ్యాంకును గాని పోలీసులను గాని సంప్రదించి ఫిర్యాదు చేయాలని, తద్వారా మీకు సహాయం చేయడానికి వీలుగా ఉంటుందని తెలియజేశారు. నేషనల్ సైన్స్ డే సందర్భంగా హాస్టల్లో సైన్స్ ఫెయిర్ నిర్వహించడం జరిగింది. విద్యార్థుల యొక్క ప్రతిభను చూసి విద్యార్థులను అభినందించడం జరిగింది. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు చాలా అదృష్టవంతులని ఈ విద్యా సంస్థలలో చదివే విద్యార్థులే అన్ని రంగాల్లో రాణిస్తారని తెలియజేశారు. నేను కూడా గురుకుల పాఠశాలలోనే చదివి ఈరోజు బ్రాంచ్ మేనేజర్గా ఉన్నాను. ఈ పాఠశాలలో చదువుకున్నందుకు నేను చాలా గర్వంగా ఫీల్ అవుతున్నానని ,అదేవిధంగా మీరందరూ కూడా ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ , సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి



**పర్వతగిరి, ఫిబ్రవరి 28, (జనంసాక్షి) :**పర్వతగిరి మండల కేంద్రంలోని విస్డం పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిట్స్ ఆలోచింపజేసే విధంగా ఉన్నాయి. పాఠశాలలో విద్యార్థుల చేత ఏర్పాటు చేసిన రకరకాల నమూనాలతో సైన్స్ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు సైన్స్ క్విజ్ నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ అనుమాండ్ల దేవేందర్ మాట్లాడుతూ సివి రామన్ గొప్పతనాన్ని, సైన్స్ అభివృద్ధికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. విద్యార్థి దశ నుండే విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని పరిసరాల పరిశీలన ద్వారా నే శాస్త్రీయ వైఖరిని పెంపొందించుకో వాలని అన్నారు. మానవుల అభివృద్ధిలో విజ్ఞాన శాస్త్రం అతి ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని, సైన్స్ లేకుంటే మనము ఇంత అభివృద్ధిని సాధించలేమని, విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించుకొని భావితరాలకు ఉపయోగపడే విధంగా, తల్లిదండ్రులు గర్వపడేలా ఎదగాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు సుధాకర్, శ్రీనివాస్, సైన్స్ టీచర్లు ఇంద్రజ, భవాని, వీణ, స్రవంతి, గౌతమి సుమలత విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు భావి భారత శాస్త్రవేత్తలుగా ఎదగాలి

◆ ఉప్పరపల్లి జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయ



**చెన్నారావుపేట, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** మండలంలోని ఉప్పర పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడు కలను ఘనంగా నిర్వహించారు. సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ మాట్లాడుతూ మనదేశంలో పుట్టి, మనదేశంలోనే చదువుకొని, మనదేశంలోనే పరిశోధన చేసి తన అత్యంత విశిష్ట కృషికి గుర్తింపుగా ఫిజిక్స్లో మొట్టమొదటిసారిగా నోబెల్ బహుమతిని పొంది చరిత్ర సృష్టించిన మహనీ యుడు సర్ సివి రామన్ అని పేర్కొన్నారు. నోబెల్ బహుమతి పొం దిన మొట్టమొదటి శ్వేతేతర శాస్త్రజ్ఞుడు రామన్ కావడం గర్వకారణమని,భారతదేశానికి సంబంధించి ముఖ్యమైన సమస్యల పరిష్కార ంలో, మిగతా దేశాలతో మన దేశాన్ని సమవుజ్జీగా నిలపడంలో ప్రపంచస్థాయిలో అగ్ర నాయకత్వ స్థితికి చేర్చడంలో శాస్త్ర సాంకేతిక రంగాల పాత్ర, శాస్త్రజ్ఞుల పాత్ర వెల కట్టలేనిదని తెలిపారు. భూమి తనచుట్టూ తాను తిరుగుతుందని తొలిసారిగా కనుగొన్న దేశం, దశాంశమానం, సున్నా విలువను కనుగొని గణితశాస్త్రాన్ని మలుపు తిప్పిన దేశం, మత్తు ఇవ్వకుండానే కంటికి ఆపరేషన్ చేసిన సుశ్రుతు డు పుట్టిన దేశం మనదని పుర్రెని విప్పి కంతిని తొలగించి శస్త్రచికిత్స చేసిన భూమి భారతదేశమని బయలాజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు రాగి శశిధర్ తెలిపారు. గురుత్వాకర్షణ శక్తి కలదని మొదటిసారిగా చెప్పిన భాస్కరా చార్యుడు పుట్టిన భూమి భారతదేశమని, పేరు లేని రోగాలకు క్షణాల్లో మూలికా వైద్యం చేసిన చరకుడు పుట్టిన నేల మనదని సాక్షాత్తు అమృత కలశాన్ని చేతబట్టిన ధన్వంతరి పుట్టిన వేదభూమి కూడా మనదే అని వైజ్ఞానికంగా ఉజ్వల చరిత్ర కలిగిన టువంటి భారతదేశంలో సైన్స్ ను పునరుజ్జీవింప చేయాలని ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు పిన్నింటి బాలాజీ రావు వివరించారు. ప్రకృతి వనరులు పుష్కలంగా ఉన్న భారతదేశంలో కావలసిన వస్తు సామా గ్రిని, ఎలక్ట్రానిక్ ఉపకరణాలను మనమే తక్కువ ఖర్చుతో తయారు చేసుకునే శాస్త్ర విజ్ఞానం, సాంకేతిక పరిజ్ఞానం అత్యంత ఆవశ్యకమని, భారతదేశం అంటే చౌక కార్మికులు -అతిపెద్ద మార్కెట్ అన్న భావన బహుళజాతి సంస్థలలో ఇమిడి ఉందని మన దేశంలో తయారైన వస్తువులనే వాడాలని ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయురాలు చిదురాల మాధవి పేర్కొన్నారు.బయలాజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు గజవెల్లి సుందర్ మాట్లాడుతూ ఒకనాడు ప్రపంచానికి వెలుగులు పంచిన భారతదేశానికి మళ్ళీ పునర్వైభవం రావాలి అంటే కేవలం శాస్త్ర సాం కేతిక రంగాలలో అభివృద్ధి ద్వారా మాత్రమే సాధ్యమ వుతుందని భాం˘తీయ విజ్ఞానానికి పునర్ వైభవం సాధించే దిశగా విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాల పైన దృష్టి సారించాలన్నారు. విద్యార్థులకు చిత్ర లేఖనం, వ్యాసరచన, ఉపన్యాసం, నాటక పోటీలు, పాటల పోటీలు, క్విజ్, రంగోలి అంశాలపై పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు.

# శ్రీనివాస్ రెడ్డిని గజమాలతో సన్మానించిన తెలంగాణ మేజిక్ అకాడమీ




**స్టేషన్ ఘన్పూర్, (జనంసాక్షి) :** ప్రపంచ ప్రఖ్యాత ఇంద్రజాలికులు పిసి సర్కార్ ( సీనియర్) జయంతిని పురస్కరించుకుని మండలంలోని ఇప్పగూడెం గ్రామానికి చెందిన బాంబులు శ్రీనివాస్ రెడ్డిని తెలంగాణ మేజిక్ అకాడమీ ఆధ్వర్యంలో శాలువాతో, గజమాలతో ఘనంగా సన్మానించారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో ఆర్కే వండర్ వరల్డ్, తెలంగాణ మేజిక్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం రాత్రి అత్యంత ఘనంగా జరిగిన వరల్డ్ మెజీషియన్స్ డే వేడుకలకు హైకోర్టు న్యాయమూర్తి సూరేపల్లి నంద, ప్రముఖ జాతీయ, అంతర్జాతీయ ఇంద్రజాలికులు, బీవీ పట్టాభిరాం, మేజిక్ స్టార్ బోస్, సీవీ రమణ, మర్రి రమేష్, స్టిక్ మనోహర్, నాగేశ్వర్ రావు, జీ రఘుబాబు, డాక్టర్ రమ్యశ్రీ చేతుల మీదుగా పీసీ సర్కార్ (సీనియర్) మెమోరియల్ అవార్డ్ బాంబుల శ్రీనివాస్ రెడ్డి అవార్డు అందజేసారు.

# సమాజానికి దిక్సూచిగా విద్యార్థులు ఎదగాలి

◆ మండల విద్యాధికారి హుస్సేన్





**బోథ్, ఫిబ్రవరి 28(జనంసాక్షి) :**సమాజానికి దిక్సూచిగా విద్యార్థులు ఎదగాలని బోథ్ మండల విద్యాధికారి హుస్సేన్ అన్నారు. శుక్రవారం మండలంలోని గురుకుల ప్రభుత్వ మరియు నాగభూషణం విజ్ఞాన్ తదితర పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ముందుగా సివి రామన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రయోగాలను పరిశీలించి అభినందించారు. నాగభూషణం పాఠశాలలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మానవాళి అభివృద్ధికి సైన్స్ ఎంతో దోహద పడిందని ఎంఈఓ అన్నారు. సైన్స్ తోనే దేశం అభివృద్ధి చెందుతుందని కరోనా వంటి కష్ట కాలంలోనూ మన శాస్త్రవేత్తలు వ్యాక్సిన్ తయారుచేసి ఎన్నో దేశల ప్రజలను కాపాడారని విశ్రాంత విద్యాధికారి పోశెట్టి అన్నారు. నర్సరీ నుండి పదవ తరగతి విద్యార్థులు ఏర్పాటు చేసిన మీ మిస్సైల్ రాకెట్స్,బ్లైండ్ స్టిక్స్, అగ్నిపర్వతం, మొదలగు సైన్స్ నమూనాలను పరిశీలించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషోర్, గురుకుల ప్రిన్సిపాల్ సంగీత పలు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలు



**చిట్యాల, ఫిబ్రవరి 28(జనంసాక్షి) :** మండలంలోని వివిధ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు శుక్రవారం పాఠశాలలో ఎగ్జిబిట్స్ ప్రదర్శన, క్విజ్ పోటీలు, డ్రాయింగ్ పోటీలు, వ్యాస రచన పోటీలు, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సై శ్రావణ్ కుమార్ ,మండల కేంద్రంలోని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ మేనేజర్ అంకిత్ వర్మ పాల్గొని ఎగ్జిట్ ప్రదర్శనను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. విద్యార్థులు తయారుచేసిన పలం సైన్స్ కు సంబంధించిన ప్రదర్శనలను తిలకించి విద్యార్థులను, పాఠశాల మేనేజ్మెంట్ను అభినందించారు .అనంతరం వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ సివి రామన్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. దేశ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని, పాఠశాలకు తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన వీడ్కోలు సమావేశం



**బోథ్, ఫిబ్రవరి 28(జనంసాక్షి) :**మండల కేంద్రంలోని వాగ్దేవి కళాశాలలో శుక్రవారం ఇంటర్మీడి యట్ మొదటి సంవత్సరం విద్యార్థులు రెండవ సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి అందరిని అలరించారు. విద్యార్థులు రెండు సంవత్సరాల పాటు కళాశాలలో అభ్యసించిన మరియు జ్ఞాపకాలను పంచుకున్నారు. విద్యార్థుల నృత్యాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపల్ ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదవాలని కష్టపడి కాదని చదువులో ఉత్తమ ప్రతిభ కనబరిస్తే ఉన్నంత లక్ష్యాలను చేరుకుంటారని అన్నారు.కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి భోనగిరి కార్తీక్, అధ్యాపకులు ముత్యం, సతీష్, హరీష్, మహేష్, దత్తు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

◆ (విద్యా శాస్త్ర సాంకేతిక రంగాల ప్రోత్సాహమే అభివృద్ధికి మార్గం)




**ఏటూరునాగారం, ఫిబ్రవరి 28(జనంసాక్షి) :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు భౌతిక శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ డి నవీన్ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి రేణుక అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ముందుగా రామన్ ఎఫెక్ట్ను కనుగొన్న సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాల వేసి ప్రిన్సిపల్ ప్రసంగిస్తూ సివి రామన్ భౌతికశాస్త్ర రంగంలో ప్రపంచానికి ఒక క్రొత్త మార్గమును సూచించారని కొనియాడారు. అనంతరం భౌతికశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ డి నవీన్ మాట్లాడుతూ సివి రామన్ రామన్ ఎఫెక్ట్ను కనుక్కొని భౌతిక శాస్త్ర సాంకేతిక రంగంలో గొప్ప పరివర్తన తీసుకొచ్చారని పేర్కొన్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా వరంగల్ నుండి విచ్చేసిన శ్రీ వెంగల్ రెడ్డి (భౌతిక శాస్త్ర రిటైర్డ్ అసిస్టెంట్ ప్రొఫెసర్) ప్రసంగిస్తూ ఈనాడు ప్రపంచంలో సైన్సు ప్రతి రంగంలో కీలకపాత్ర పోషిస్తుందని, సైన్స్ లేకుండా మానవ మనగడ కష్టతరం అవుతుందని పేర్కొంటూ, ప్రతి విద్యార్థి శాస్త్రీయ విషయాల పట్ల మక్కువ పెంచుకోవాలని అప్పుడే విద్యార్థులు శాస్త్రవేత్తలుగా మారతారని పేర్కొన్నారు. అలాగే పరిపాలకులు విద్యా శాస్త్ర సాంకేతిక రంగాల వైపు ప్రోత్సహిస్తే దేశం పురోగమిస్తుందని అప్పుడే సమాజంలో నెలకొన్న మూఢవిశ్వాసాలు ఈ సమాజం నుండి దూరమై అభివృద్ధి సాధ్యమవుతుందని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త సిహెచ్ వెంకటయ్య, ఐక్యుఏసి కోఆర్డినేటర్ డాక్టర్ పి జ్యోతి, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ కనీస్ ఫాతిమా, సంపత్, రమేష్, భాస్కర్, మున్ని, భావన, జీవవేణి, శేఖర్, అభిలాష్ తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గురుకులంలో సైన్స్ సంబరాలు



**పర్వతగిరి,ఫిబ్రవరి 28,(జనంసాక్షి) :** పర్వతగిరి మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల,కళాశాలలో శుక్రవారం రోజున ప్రిన్సిపల్ పి.అపర్ణ ఆధ్వర్యంలో సైన్స్ దినోత్సవాన్ని కన్నుల పండుగగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పేరెంట్ కమిటీ వైస్ చైర్మన్ వేల్పుల కుమారస్వామి, యాదగిరి,ఉపాధ్యాయ బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు. పేరెంట్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ చిన్నతనం నుంచే సైన్సు పట్ల ఆసక్తి,అవగాహన పెంచుకోవడం ఆనందంగా ఉంది అని చెప్పారు.పిల్లలు ఆంగ్లంలో అనర్గళంగా మాట్లాడటం తమకెంతో ఆనందాన్నిచ్చిందని తెలిపారు.కేజీబీవి ఉపాధ్యాయులు మాట్లాడుతూ విధ్యార్థుల సైన్స్ ఆవిష్కరణలు బాగున్నాయని మెచ్చుకున్నారు. అనంతరం విద్యార్థినులకు క్విజ్,సైన్స్ శాస్త్ర వేత్తల గూర్చి సెమినార్, వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరిగింది.పింగిలి కాలేజ్ రిటైర్డ్ ప్రొఫెసర్ మార్త శంకర్ నారాయణ రిటైర్డ్ అసిస్టెంట్ ప్రొఫెసర్, పింగిలి డిగ్రీ కళాశాల 28వ ఫిబ్రవరి నేషనల్ సైన్స్ డే సందర్భంగా ఇప్పుడున్న టెక్నాలజీ ప్రపంచంలో సైన్స్ యొక్క ప్రాముఖ్యతను తెలియ చేస్తూ,సైన్స్ నేర్చుకోవడం ద్వారా మూఢ విశ్వాసాలను ఎలా పారద్రోలవచ్చో సోదాహరణంగా తెలియ జేశారు. ఎలక్ట్రో మాగ్నె టిక్ థియరీ గూర్చి పరిపూర్ణమైన అవగాహన కల్పించి సైన్స్ నేర్చు కోవడం ద్వారా జీవితాన్ని విజయ పథం వైపు ప్రయాణించవచ్చో సవివరంగా వివరించారు.ఆరు ఏడు తరగతుల విద్యార్థులు అందరూ కలిసి పీరియాడిక్ టేబుల్ లోని మూలకాల వరుసలలో నిలబడి మూలకాలను చూపిస్తూ చేసిన విన్యాసం అందర్నీ ఆకట్టుకుంది.పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థిని ఒక్కొక్క సైన్స్ కాన్సెప్ట్ను చెబుతూ కాన్సెప్ట్ థాన్ అనే వినూత్నమైన కార్యక్రమాన్ని చేపట్టారు.

# అభ్యాసలో అబ్బుర పరిచిన వైజ్ఞ విజ్ఞాన ప్రదర్శన





**వరంగల్ ఈస్ట్, ఫిబ్రవరి 28 (జనంసాక్షి) :** స్థానిక గణేష్ నగర్ అభ్యాస థి స్కూల్ లో నోబెల్ పురస్కారం గ్రహీత సర్ సీ వి రామన్ జన్మదినం పురస్కరించుకుని నేషనల్ సైన్స్ డే కార్యక్రమాన్ని పాఠశాల కరస్పాండెంట్ మీర్జా అఖిల్ ప్రారంభించారుఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ఈ ప్రదర్శనను నిర్వహించడం జరిగింది అని అన్నారు. దాదాపు 250ఎక్సి బిట్స్ను చాలా చక్కగా తయారు చేయడం చాలా ఆనందంగా ఉందని అన్నారు ఈ ఎక్సీబిట్స్ తయారీలో సహకరిoచిన పెరె ంట్స్కి స్పెషల్ థాంక్స్ చెపుతూ ఇన్ని ఎక్సీబీ ట్స్ తయారీలో ప్రొచ్ఛహించిన టీచర్స్నీ అభిన oదించారు విద్యార్థులలో ఉన్న ప్రతిభని చూసి వారి వారి ఆలో చన విధానాన్ని అభినందించారుప్రిన్సిపాల్ మండల శిరీష గారు మాట్లాడుతూ ఒక స్టేట్ సైన్స్ ఫెయిర్ చూసినట్లు ఉందని కొత్త తరా నికి రానున్న టెక్నాలజీనీ దృష్టిలో ఉంచుకుని తయారు చేసిన కొన్ని ఎక్సిబిట్స్ ఆలోచింప చేసే విధంగా ఉన్నాయని కొనియాడుతూ పాల్గొ న్న ప్రతి విద్యార్థిని అభినందించారుఈ కార్యక్రమంలో తల్లి దండ్రులు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి వారికి మంచి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన పాఠశాల యాజమా న్యాన్ని అభిన oదించారుఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యా యులు ఉపా ధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు, అనం తరం సెలెక్ట్ చేసి ఉత్తమ ఎక్సినిట్స్కి పాఠశాల కరస్పాండెంట్ గారి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

# శాంతి కమిటీ సమావేశం




**నిర్మల్ పట్టణం ఫిబ్రవరి 28 (జనంసాక్షి) :**రంజాన్ పండుగ వేడుకలను ఘనంగా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష్ అభినవ్ తెలిపారు.శుక్రవారం రోజున కలెక్టర్ కార్యాలయంలో జిల్లా, స్థానిక ముస్లిం మత పెద్దలు, మైనార్టీ నాయకులు, యువకులతో, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులతో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు . శాంతి కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ... పవిత్ర రంజాన్ మాసం ను భక్తిశ్రద్ధలతో, ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని తెలిపారు.. ఇదే మాసంలో పవిత్ర రంజాన్ తో పాటు హెూలీ, ఉగాది పండుగలు ఉండటంతో అందరూ శాంతి సామరస్యంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పండగలను నిర్వహించుకోవాలని తెలిపారు.. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు మాట్లాడుతూ.మసీదుల వద్ద మౌలిక వసతులు కల్పించాలని, వాటర్ సప్లై, సానిటేషన్, ట్రాఫిక్ డైవర్ట్ సమస్యలను పరిష్కరించాలని పలువురు నాయకులు కోరగా స్పందించిన కలెక్టర్ అన్ని ఏర్పాట్లు చేయిస్తామని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మహమ్మద్ ఫైజాన్, నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల, డీఎస్పీ ఉపేందర్ రెడ్డి, వివిధ శాఖల సంబంధిత అధికారులు, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# ప్రపంచ శాంతి ఉత్సవ వారోత్సవాల కార్యక్రమము నిర్వహణ




**వరంగల్ ఎంజీఎం, ఫిబ్రవరి 28(జనంసాక్షి):** ప్రపంచ శాంతి ఉత్సవం వారోత్సవాలలో భాగంగా, ప్రపంచ శాంతి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో శారదా విఎన్హై స్కూల్, రంగషాయిపేట,వరంగల్లో ఒక ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి శారదా విఎన్హై స్కూల్ ప్రిన్సిపాల్ కె. భూపాల్ రావు అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా వరంగల్ శాంతి ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి మండల పరశురాములు హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, ప్రపంచ శాంతి ఉత్సవం సమస్థల సమాజం కోసం సౌహార్దం, అహింస, పరస్పర అవగాహనను పెంపొందించే గ్లోబల్ కార్యక్రమమని అన్నారు. విద్యార్థులు తమ సంస్కృతి, సంప్రదాయాలను పాటిస్తూ, పెద్దలకు, కుటుంబ సభ్యులకు మరియు సమాజానికి గౌరవాన్ని ఇచ్చేలా నడుచుకోవాలి అని ఆయన సూచించారు. ఇది వారి జీవితాల్లో శాంతిని నెలకొల్పుతుందని తెలిపారు.ఈ సందర్భంగా, మండల పరశురాములు బాలశాంతి దూత అవార్డును ఏ. హర్షిత్, గౌషియా బేగంలకు ప్రదానం చేశారు. అలాగే, సమావేశంలో అందరు విద్యార్థులు శాంతి ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ గుండు ఉమాదేవి, ఉపాధ్యాయులు ఇ. స్వేచ, గౌతమి, రమ్య మరియు అందరు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.

# శ్రీ చైతన్యలో అంబరాన్నంటిన సైన్స్ సంబరాలు



**కాజీపేట, ఫిబ్రవరి 28 (జనంసాక్షి) :** నేషనల్ సైన్స్డేను పురస్కరించుకొని కాజీపేటలోని శ్రీ చైతన్య సి.బి.ఎస్.యి పాఠశాలలో శుక్రవారం సైన్స్ డే సంబరాలు అంబరాన్నంటాయి, ఈ వేడుకల్లో రకరకాల ప్రాజెక్టులతో అధిక సంఖ్యలో విద్యా ర్థులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా విచ్చేసిన అథితులకు ,తల్లి దండ్రులకు ,ఉపాధ్యాయులకు విద్యార్థులు నిత్య జీవితంలో సైన్స్ యొక్క గొప్పతనాన్ని వివరించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి కాజీపేట ట్రాఫిక్ ఎస్సై రామారావు పాల్గొని మాట్లాడారు, విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలన్నారు, ఆధునిక ప్రపంచంలో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం లేకుండా మన జీవితాన్ని ఊహించుకోలేమన్నారు, సైన్స్ ప్రపంచాన్ని శాసిస్తూ నడిపించే శక్తిగా కీలకపాత్ర పోషిస్తుందన్నారు, సైన్స్ అద్భుతను దాని ప్రభావాన్ని ముఖ్యంగా విద్యార్థులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు,ఈ కార్యక్రమంలో ఛైర్మెన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డి.జి.ఎం చేతన్ మాథుర్, ఏ.జి.ఎం రాజేశ్వర్ రెడ్డి, కో- ఆర్డినేటర్ శివ కోటేశ్వర్, ప్రైమరీ కో- ఆర్డినేటర్ సరిత, పాఠశాల ప్రిన్సిపాల్ అనిత రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ హిమబిందు, అకడమిక్ డీన్ రాజా,సి ఇంచార్జ్ నాగేశ్వర్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# చదువుకున్న పాఠశాలకు సైన్స్ మెటీరియల్ వితరణ



**బచ్చన్నపేట ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** బచ్చన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1984. 85 సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థి హరిచరణ్ రాజు తను చదువుకున్న పాఠశాలకు 40 వేలు విలువ గలిగిన సైన్స్ మెటీరియల్ను జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా హరిచరణ్ రాజు సోదరి శరత్కాల ద్వారా రిబ్బన్ కట్ చేసి ప్రాంభించారు. ఈ సందర్భంగా పాటశాల ప్రధానోపాధ్యాయులు బి వెంకటరెడ్డి సభాధ్యక్షత వహించగా, మండల విద్యాధికారి ఇర్రి వెంకటరెడ్డి . ఆసనాల శ్రీనివాస్ ప్రిన్సిపాల్, జూనియర్ కాలేజీ, ధర్మసాగర్ పిల్లలకు సైన్స్ ప్రాముఖ్యత అంశము గురించి వివరించారు. ప్రధానోపయాయులు మాట్లాడుతూ హరిచరణ్ రాజు సేవలు పాఠశాల పిల్లలకు ఎంతో ఉపయోగపడుతాయని, ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పృధ్విరాజు, బాలరాజు, నర్సింహారెడ్డి, మల్లారెడ్డి, లక్ష్మీనర్సమ్మ, విజయ లక్ష్మి, పాల్గొన్నారు, ఈ సైన్స్ ల్యాబ్ ఏర్పాటు చేయడములో ముఖ్య పాత్ర పోషించిన సైన్స్ టీచర్ యాదగిరి గారిని ప్రత్యేకంగా అభినందించారు. అలాగే సహకరించిన సైన్స్ ఉపాధ్యాయులు నిర్మల, జీవకుమారి, బాలరాజును, ప్రధానపోద్యాయులు అభినందించారు.

# ఆదర్శలో పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు



**కాటారం, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** సర్. సి.వి రామన్ జయంతి సందర్భంగా శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నూతన ఆవిష్కరణలు, సైన్స్ ఎగ్జిబిట్లు, సాంస్కృతి ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. విద్యార్థులు విజ్ఞానాన్ని పెంచుకో భవిష్యత్తును తీర్చిదిద్దుకో.జాతీయ సైన్ దినోత్సవం వర్ధిల్లాలి నినాదాలుతో కూడిన ఫ్లాకార్డులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా చైర్మన్ కర్ణాకర్ రావు మాట్లాడుతూ విద్యార్థి స్థాయి నుండే ప్రతి ఒక్కరు శాస్త్రీయ దృక్పథాన్ని అవలవరుచుకోవాలన్నారు.శాస్త్ర సాంకేతిక విజ్ఞానాన్ని మంచి పనులకు వినియోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ జనగామ కృషిత, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# లంద పాఠశాలలో ఘనంగా సైన్స్ ఫెయిర్



**తొర్రూరు టౌన్ ,ఫిబ్రవరి 28 (జనంసాక్షి)** :తొర్రూరు పట్టణం నందలి బీరప్ప నగర్‌లో గల శ్రీ నలంద పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఫిజిక్స్ లెక్చరర్ కే సతీష్ మరియు ఏజీఎం పద్మాకర్ విచ్చేశారు. విద్యార్థిని విద్యార్థులు వివిధ రకాల సైన్స్ నమూనాలు వర్కింగ్ మోడల్స్, చార్టులను ప్రదర్శించిన వారికి ముఖ్య అతిథులు మోడల్స్ సంబంధించిన ప్రాముఖ్యతను తెలియపరిచారు.ముఖ్యఅతిథిగా విచ్చేసిన కే సతీష్ మాట్లాడుతూ రామన్ ఎఫెక్ట్ గురించి సైన్స్ లో సివి రామన్ కు ప్రధమ నోబుల్ బహుమతి సాధించిన ఘనతగా కీర్తి చెందారని, కోవిడ్ పరిస్థితిలలో వ్యాక్సిన్ కనుగొనుటలో రామన్ ఎఫెక్ట్ ఎంతగానో దోహదపడిందని, సైన్స్ అభివృద్ధిలో ఎంతగానో ఉపయోగపడిందని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ పాలడుగుల రవీందర్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో ప్రతి ఒక్క విద్యార్థి నూతన ఆవిష్కరణలు చేయుటలో ముందుండాలని, సర్ సివి రామన్ ను ఆదర్శంగా తీసుకొని సృజనాత్మకతను కలిగి ఉండాలని, మన భారతదేశానికి మంచి గుర్తింపు తెచ్చుకోవాలని ఉత్తమ పౌరుడుగా ఎదగాలని కొనియాడారు. వర్కింగ్ మోడల్స్ నమూనాలను ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమొంటోలను మెడల్స్‌లను ముఖ్య అతిథుల చేతిమీదులుగా బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ మల్లంపాటి శ్రీవిద్య, డీజీఎం చేతన్, ఏజీఎం పద్మాకర్, జెడిఏసి శివ కోటేశ్వరరావు, అకాడమిక్ డీన్ D యాకన్న, ప్రైమరీ కోఆర్డినేటర్ అశ్విని, ప్రైమరీ ఇంచార్జ్ పుష్ప, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ శ్వేతా రెడ్డి, సైన్స్ ఉపాధ్యాయులు శ్రీధర్, రాజేష్, స్వాతి ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజలకు బిఆర్ఎస్ పార్టీనే : శ్రీ రామరక్ష

- బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు
- బిఆర్ఎస్ పార్టీలో కష్టపడ్డ వారికి సముచిత స్థానం ఉంటుంది



**మంగపేట, ఫిబ్రవరి 28(జనంసాక్షి)** : తెలంగాణ ప్రజలకు టిఆర్ఎస్ పార్టీనే. శ్రీరామరక్ష అని బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మి నరసింహారావు (లక్ష్మణ్ బాబు) అన్నారు. శుక్రవారం మండలంలోని తిమ్మంపేట గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని మండల బిఆర్ఎస్ పార్టీ మండలశాఖ అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ అధ్యక్షతన ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా కాకులమర్రి లక్ష్మణరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో గెలవడం కోసం ప్రజలకు మోసపూరిత హామీలను ఇవ్వడం జరిగిందని వాటి అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తివైఫల్యం పొందిందని తెలిపారు. మోసపూరిత హామీలను ఇచ్చి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదనను వ్యక్తపరిచారు. కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత హామీల వల్ల నష్టపోయిన ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని అలాగే బిఆర్ఎస్ పార్టీలో కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు పార్టీలో సముచిత స్థానం లభిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండలశాఖ అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ, పిఏసిఎస్ చైర్మన్ తోట రమేష్, జిల్లా సీనియర్ నాయకులు కాకులమర్రి ప్రదీప్ రావు, తాటి కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి రాజు యాదవ్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, జిల్లా మహిళా నాయకులు, కొమరం ధనలక్ష్మి, యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి, బడిశా నాగరమేష్ , బిఆర్ఎస్ మండల పార్టీ సీనియర్ నాయకులు, చిట్టీమల్ల సమ్మయ్య , చిలకమర్రి రాజేందర్, కోరం సంతోష్, చల్లగురుగుల తిరుపతి, మల్లికంటి శంకర్, చిలకమర్రి లక్ష్మయ్య, మార్పుల వెంకట్ రెడ్డి, గాదె శ్రీనివాసచారి, అయూబ్, బుట్టో, దంతానపెల్లి నరేందర్, నాగేష్, గ్రామ కమిటీ అధ్యక్షులు పండా శ్రీను, ఎగ్గడి అర్జున్, యూత్ నాయకులు పిల్లలమర్రి వేణు, ముప్పారపు సందీప్, కెక్కం జగదీష్, సోషల్ మీడియా వారియర్స్ బీస సాంబయ్య, పూజారి సతీష్, గుడివాడ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# నిర్దిష్ట లక్ష్యాన్ని చేరుకోకుంటే చర్యలు తప్పవు

- రెవేన్యూ వసూళ్ల పురోగతిపై సమీక్షా సమావేశం



**వరంగల్ ఎంజీఎం, ఫిబ్రవరి 28(జనంసాక్షి)**: నిర్దిష్ట లక్ష్యాన్ని చేరుకో కుంటే చర్యలు తప్పవని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అన్నారు.శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో రెవెన్యూ వసూళ్ల పురోగతిపై ఆర్ఐ లతో జరిగిన సమావేశంలో కమిషనర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఇప్పటివరకూ జరిపిన వసూళ్ల పురోగతిని ఆర్ఐల వారిగా రివ్యూ నిర్వహించి మాట్లాడుతూ ఇటీవల సిడిఏంఏ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రతి వార్డు ఆఫీసర్ నుండి అదనపు కమిషనర్ వరకు సూచించిన లక్ష్యాలను చేరుకోక పోతే తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారని అన్నారు.వసూళ్ల తీరు ను తేలికగా తీసుకుంటే తగిన మూల్యం చెల్లించాల్సి ఉంటుందని ఆర్ఐలు సంబంధిత బిల్ కలెక్టర్‌లు ప్రతి రోజూ 300 గృహాలను సందర్శించాలని, ఆర్ఐలకు ఈ ఆర్థిక సంవత్సరంలో కేటాయించిన మొత్తం లక్ష్యం పై దృష్టి సారించి వసూళ్లు జరపాలని ఆదేశించారు. రెడ్ నోటీసులు జారీ చేసిననూ పన్నులు చెల్లించని యాజమాన్యాల ప్రాపర్టీ సీజ్ చేయాలని అన్నారు. అతి తక్కువ మొత్తం లో వసూళ్లు జరుపుతున్న బిల్ కలెక్టర్‌లు ఆర్ఐల పై రెవెన్యూ ఆఫీసర్ లు ప్రత్యేక దృష్టి సారించి అందుకు గల కారణాలు విశ్లేషించి వసూళ్లలో పురోగతి సాధించేలా చూడాలని అన్నారు. పన్ను చెల్లింపు దారులకు టాక్స్ చెల్లించేలా బల్క్ మెసేజ్‌లు పంపించాలని ఇందులో పేమెంట్ లింక్ లు పంపి అట్టి లింక్ ఓపెన్ చేసినట్లయితే చెల్లించాల్సిన పన్ను కనిపించే వెసులుబాటుతో పాటు ఈ లింక్ ద్వారా పన్ను చెల్లించే సౌకర్యం ఉండాలని అన్నారు. నగర వ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం కల్పించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి ప్రాపర్టీ టాక్స్ వసూళ్ల లక్ష్యం 117.27 కోట్లు కాగా ఇప్పటివరకు 52.66 కోట్లు అనగా 45.25% వసూళ్లు జరిగినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా డిప్యూటీ కమిషనర్లు రవీందర్ రాజేశ్వర్ తోపాటు ఆర్ ఓలు యూసుఫోద్దీన్, శ్రీనివాస్ ఆర్ఐలు పాల్గొన్నారు.



# సమత డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం



**తొర్రూరు టౌన్, ఫిబ్రవరి 28 (జనంసాక్షి)** : తొర్రూరు స్థానిక పట్టణ కేంద్రంలోని సమత డిగ్రీ కళాశాల యందు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వి.వెంకన్న మాటాడుతూ సర్ సివి రామన్ ఆసియా ఖండంలో మొట్టమొదటిసారిగా ఫిజిక్స్ సబ్జెక్టు నుండి నోబెల్ ప్రైజ్ 1930 ఫిబ్రవరి 28 రోజున అందుకున్న సందర్భంగా జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటున్నాం అని విద్యార్థులకు తెలియజేశారు. భౌతిక శాస్త్ర అధ్యాపకుడు సోమశేఖర్ మాట్లాడుతూ రామన్ ఎఫెక్ట్ గురించి వివరించడం జరిగింది కాబట్టి అతనికి నోబెల్ ప్రైజ్ వచ్చిందని అదేవిధంగా విద్యార్థి విద్యార్థినీలకు నూతన ఒరవడితో నైపుణ్యాలను, నూతన ఆలోచనలను కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు .ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం ,ఎన్ఎస్ఎస్ పి ఓ రామకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి



**పాలకుర్తి, ఫిబ్రవరి 28(జనంసాక్షి)** : విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని పాలకుర్తి జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభరాణి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జెడ్పీ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ఎగ్జిబిట్లను ప్రదర్శించగా హెచ్ఎంతో పాటు ఉపాధ్యాయులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ మగ్గుల ద్వారా శాస్త్రీయ భావాలను అవగాహన కలిగించారు. సైన్స్ మానవుడుని మేధావిగా తయారు చేస్తోందని అన్నారు. భావి భారత పౌరులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చు కోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, నర్సింహమూర్తి, బలరాం, అన్నపూర్ణ, అశోక్కుమార్, మాలతి, జయశ్రీ, మధు, కే. సోమయ్య, పీడీ మామిండ్ల సోంమల్లు ఉన్నారు.

# మస్కాపూర్ ఉన్నత పాఠశాలలో సైన్స్‌డే ఫుడ్ ఫెస్టివల్

- సైన్స్ తోనే సమాజ అభివృద్ధి
- ఎం.పి.డి.ఓ జలగం సునీత



**ఖానాపూర్ రూరల్ 28 ఫిబ్రవరి (జనంసాక్షి)**: సైన్స్ అభివృద్ధి తోనే సమాజం అభివృద్ధి జరుగుతుందని ఖానాపూర్ మండల అభివృద్ధి అధికారిని జలగం సునీత అన్నారు. శుక్రవారం మస్కాపూర్ ఉన్నత పాఠశాలలో సి.వి.రామన్ జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన సైన్స్‌డే, ఫుడ్ ఫెస్టివల్‌ను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ సమాజంలో మూఢనమ్మకాలు పరద్రోలాలంటే సైన్స్ తోనే సాధ్యమని అన్నారు. పిల్లలు విద్యార్థి దశనుండే ప్రయోగాలపట్ల అవగాహన పెంచుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులచే ఫుడ్ ఫెస్టివల్ వివిధ వంటకాలతో ఆహుతులను అలరించారు. అంతకు ముందు ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు సివి రామన్ చిత్రపటానికి పూలమాల వేసి రామన్ సేవలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమములో ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు, వి.డి.సి. అధ్యక్షులు అడ్వాల శంకర్, టీచర్లు తొంటి శంకర్, కుర్ర శేఖర్,జాడి శ్రీనివాస్,వెన్నం అంజయ్య,శోభారాణి,షఫీ,విజయ్,దీప్తి,కిషన్ ప్రసాద్, గ్రామాభివృద్ధి సభ్యులు రాచర్ల లక్ష్మణ్,ఎర్రన్న తదితరులు పాల్గొన్నారు.

# చాగల్ పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



**స్టేషన్ ఘన్పూర్, ఫిబ్రవరి 28 , (జనంసాక్షి)** : మండలంలోని చాగల్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం రోజున జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహిం చారు. సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని 40 ప్రదర్శ నలు, 20 మంది విద్యార్థులతో మూడు గదులలో నిర్వహించడం జరిగింది. విద్యార్థుల్లో విజ్ఞాన శాస్త్రం పట్ల ఆసక్తి పెంచడం కోసం ఈ ప్రదర్శనలు ఉపయోగ పడతాయని, భౌతిక శాస్త్రం, జీవశాస్త్రం సంబంధించి న ప్రశ్నలతో క్విజ్ కార్యక్రమం కూడా ఏర్పాటు చేయడం జరిగిందని ఉపాధ్యాయుడు కొల్లూరి ప్రకాశం తెలి పారు.9వ తరగతి విద్యార్థి అయిన వరుణ్ సందేశ్ ను సివి రామన్ గా ఉపాధ్యాయుడు దేవేందర్ కౌర్ తయారు చేయడం అందరిని ఆకట్టుకుంది. ఈ కార్య క్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు అంజిరెడ్డి, రాజేంద్రప్రసాద్, రంజిత్ కుమార్, శ్రీనివాస్, ఉపాధ్యా యుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొ న్నారు.

# పెద్దవంగర ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు



**పెద్దవంగర, ఫిబ్రవరి 28(జనంసాక్షి) :**జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో జాతీయ సైన్స్ దినోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కృషి విజ్ఞాన కేంద్రం ,మల్యాల శాస్త్రవేత్త డాక్టర్ మాలతి, తొర్రూరు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నందా దేవి, మరియు పల్లె సృజన సీ.ఈ.వో సుభాష్ చంద్ర, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు వారు తయారు చేసిన సైన్స్ ఎగ్జిబిట్ స్ ప్రదర్శించడం జరిగింది అనంతరం ప్రధానోపాధ్యాయులు బుధారపు శ్రీనివాస్,అధ్యక్షతన అధ్యక్షతన జరిగిన సమావేశంలో శాస్త్రవేత్త మాలతి మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం.పెంపొందాలని వ్యవసాయ పరిశోధనలు శాస్త్రవేత్తలుగా ఎదగాలని గ్రామీణ ప్రాంతంలో మీ యొక్క సేవలు చాలా అవసరమని తెలియజేశారు డాక్టర్ నందా దేవి, మాట్లాడుతూ విద్యార్థులకి మెడికల్ రంగంలో కావలసిన సలహాలు సూచనలు అందించడం జరిగింది. విద్యార్థులు నిర్వహించిన బ్లడ్ గ్రూపింగ్ పరీక్షలలో ఆసక్తిగా తిలకించడం జరిగింది. తర్వాత పల్లె సృజన సీ.ఈ.వో విద్యార్థులకు గ్రామీణ స్థాయి ఆవిష్కరణలను వివరించడం జరిగింది. చాలా రకాల గ్రామీణ ఆవిష్కరణలైన పరికరాలు,యంత్రాలు తీసుకువచ్చి విద్యార్థులకు ప్రదర్శించడం జరిగింది. ఈ ప్రదర్శన విద్యార్థులకు ఎంతగానో ఆసక్తిని పెంపొందించింది విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం పెంపొందించడానికి గ్రామీణ స్థాయి ఆవిష్కరణలను పెంపొందించడానికి విద్యార్థులను ప్రోత్సహించడం జరిగింది. చివరగా ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం రాజలింగం, తఖీ పాషా, గౌరీ శంకర్, రమేష్, శ్రీధర్, ముఖేష్, అంజయ్య ,సదయ్య, సారయ్య, సత్యం, ప్రభాకర్, కరుణ, సువర్ణ, హైమ ,విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత స్థానానికి ఎదగాలి

◆ ప్రధానోపాధ్యాయురాలు యశోదర



**లక్షెట్టిపేట, ఫిబ్రవరి28 (జనంసాక్షి) :** లక్షెట్టిపేట మండలంలోని జెండా వెంకటాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యశోదర , ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు, పార్వతి శ్రీనివాస్ పాల్గొన్నారు, ఈ సైన్స్ డే కార్యక్రమాన్ని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి సివి రామన్ చిత్రపటానికి పూలమాల సమర్పించడం జరిగింది తదనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయ ఉపాధ్యాయురాలు యశోదర మాట్లాడుతూ సివి రామన్ గొప్పతనాన్ని వివరిస్తూ, సమాజంలో జరుగుతున్నటువంటి మార్పులు గురించి వివరిస్తూ మనం చేసే ప్రతి పనిలో ప్రతి ఒక్క దాంట్లో సైన్స్ తో ముడిపడి ఉందని తెలియజేశారు, విద్యార్థులు ఉన్నత స్థానానికి ఎదగాలంటే ముందుగా ఎందుకు ఏమిటి ఎలా అనే ప్రశ్నల్ని మనమే వేసుకుంటూ ముందుకు సాగినట్లయితే నేటి బాల శాస్త్రవేత్తలే రేపటి భారత దేశపు శాస్త్రవేత్తలుగా ఎదుగుతారు అని తెలియజేయడం జరిగింది. అనంతరం పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ గత మూడు రోజుల నుంచి పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకమైన ప్రతిభ ఎగ్జిబిట్ రూపంలో బయటికి తీసిన సైన్సు ఉపాధ్యాయులను విద్యార్థులకు సహకరించిన వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు సైన్స్ డే దినోత్సవం సందర్భంగా తయారుచేసిన ఎగ్స్ బిట్స్‌తో నిండి ఉన్న హాల్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు యశోద అనంతరం విద్యార్థులు తయారు చేసిన ఎగ్జి బిట్స్ ని తిలకిస్తూ వాటి గురించి తెలుసుకోవడం జరిగింది అనంతరం సైన్స్ ఉపాధ్యాయులు జ్యోతిర్మయి, సతీష్ లను అభినందించారు, అనంతరం జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం నిర్వహించడం జరిగింది... ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు స్లీవయ్యా, దుర్గాప్రసాద్ , రమేష్ , రెహనా బేగం, వ్యాయామ ఉపాధ్యాయులు బెల్లం శ్రీనివాస్, రవీందర్ , వంశీ, విద్యార్థులు పాల్గొన్నారు

# ప్రతి వ్యక్తి జీవితంలో సైన్స్ ప్రముఖ పాత్ర వహిస్తుంది

◆ మండల విద్యాశాఖ అధికారి పొదెం మేనక ◆ అన్ని ఉన్నత పాఠశాలల్లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ◆ పలు రకాల సైన్స్ ఎగ్జిబిషన్‌ల తో అలరించిన విద్యార్థులు








**మంగపేట, ఫిబ్రవరి 28(జనంసాక్షి) :**ప్రతి వ్యక్తి జీవితంలో సైన్స్ అనేది ప్రముఖ పాత్ర వహిస్తుందని ప్రతి విద్యార్థి కొత్త విషయా లను అన్వేషించి శాస్త్రీయ పరమైన పరిశోధనలను కొనసాగించడానికి ప్రయత్నించాలని మండల విద్యాశాఖ అధికారిణి, మంగపేట జెడ్పి పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు పొదెం మేనక అన్నారు. శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని మంగపేట, రాజుపెట్, మల్లూరు, తిమ్మంపేట, కమలాపురం, వివిధ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు వారి వారి పాఠశాలలలో సైన్స్‌కు సంబంధించిన వివిధ రకాల ఎగ్జిబిషన్ లను ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు క్రాంతి మాట్లాడుతూ సర్.సివి రామన్ తన పరిశోధనల ఫలితాన్ని ధ్రువీకరించిన రోజునే జాతీయ సైన్స్ దినోత్సవం గా ప్రకటించడం జరిగింది అని అందుకే ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28వ తేదీన జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటామని తెలిపారు. అలాగే విద్యార్థిని విద్యార్థులు ప్రతి ఒక్కరు కూడా శాస్త్రీయ అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి ఉత్తమ ప్రతిభను కనపరిచిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# కాకతీయ కళాఖండాలు అద్భుతం

◆ అమెరికా కాంస్లేట్ జనరల్ జెన్నీఫర్ లార్సన్



**వరంగల్ ఈస్ట్, ఫిబ్రవరి 28 (జనంసాక్షి) :** కాకతీయులనాటి కళాఖండాలు అద్భుతం వరంగల్ కోటను సందర్శించిన అమెరికా కాన్సులేట్ జనరల్ జెన్నిఫర్ లార్సన్ గురువారం నాడు ఓరుగల్లు కోట స్వయంభు ఆలయ లోని కళాతోరణాల మధ్యలో ఉన్న కళాఖండాలను చూసి అద్భుతం అని కొనియాడారు వారికి తెలంగాణ టూరిజం అధికారి శివాజీ వరంగల్ ఖిల్లా తహసీల్దార్ నాగేశ్వరరావు తో పాటు గైడ్ రవి యాదవ్ పురావస్తు శాఖ కోఆర్డినేటర్ శ్రీకాంత్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ సూర్య కిరణ్ వారికి పుష్ప గుచ్ఛం అందిస్తూ వారిని స్వాగతించారు గైడ్స్ వారికి చరిత్రను వివరించడమైనది కుష్మహల్ ఏకశిలా కొండ రాతికోట శృంగారపు బావి తదితర కళాఖండాలను వీక్షించి వేయి స్తంభాల ఆలయానికి తిరిగి వెళ్లారు.

# హ్యాండీక్రాఫ్ట్స్ సంస్థకి రెండు రాష్ట్ర స్థాయి అవార్డులు



**స్టేషన్ ఘన్పూర్, ఫిబ్రవరి 28 , (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర గోల్కొండ హస్తకళా కార్పొరేషన్ సంస్థ నిర్వహించిన రాష్ట్ర స్థాయి హస్తకళా పోటీలలో బాబీన్ లేస్ విభాగంలో చిల్పూర్ మండలం రాజవరం గ్రామానికి చెందిన ఎడ్ల సుజాతకు, క్రాస్ స్టిచ్ విభాగంలో స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రానికి చెందిన నీరటి మేరీ రాష్ట్ర స్థాయి అవార్డులు గెలుచుకున్నారని ఈ అవార్డులు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ,టెక్స్టైల్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చేతుల మీదుగా తీసుకోవడం జరిగిందని పంచకళా హ్యాండీక్రాఫ్ట్స్ ఆర్టిసన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, రాష్ట్ర స్థాయి అవార్డు గ్రహిత జీడి ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ గతంలో కూడా మా సంస్థకు 13 రాష్ట్ర స్థాయి అవార్డు లు. గెలుచుకున్నామని, ఈ సంవత్సరం మరో రెండు అవార్డులు గెలుచుకోవడం ఆనందంగా ఉందన్నారు. ముఖ్యంగా మాకు గతంలో ఇటలీ దేశం (యూరప్ ) నుండి ఈచేతి వృత్తులను తీసుకొచ్చి నేర్పించి కొన్ని వేల మంది పేదలకు ఉపాధి కల్పించిన ఫాదర్ కొలంబోకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర హస్తకళా చైర్మన్ నాయుడు సత్యనారాయణ , హస్తకళ మేనేజింగ్ డైరెక్టర్ శైలేజా రామాయర్, నాబార్డ్ చీఫ్ జనరల్ మేనే జర్‌బి ఉదయ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



**చెన్నారావుపేట, ఫిబ్రవరి 28(జనంసాక్షి):** అమీనాబాద్ తండాకు చెందిన దారావత్ ఈర్య అనారోగ్యంతో బాధపడుతూ కొద్ది రోజుల క్రితం చనిపోవడం జరిగింది. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు మృతుడి భార్య దారావత్ పద్మకి మంజూరైన సీఎంఆర్ఎఫ్ 60 వేల చెక్కును బాధిత కుటుంబానికి కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ధన రమేష్ శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో అమీనాబాద్ తండా గ్రామ అధ్యక్షులు బానోత్ రవి, మార్కెట్ డైరెక్టర్ చీర అశోక్, కిసాన్ సెల్ అధ్యక్షులు సంపత్ రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బండి హరీష్, మాజీ వార్డ్ మెంబెర్స్ మురహరి లలిత-శంకర్, రేవతి-దామోదర్, భీమా నాయక్, గోనె స్వామి, గ్రామ యూత్ ప్రెసిడెంట్ మురహరి రఘు, బండి దిలీప్, మామిండ్ల రాజు, కరుధ్రి కొమరయ్య, జెనయ్య, రాములు, ఎర్ర మల్లయ్య, మామిండ్ల కొమురయ్య, పాల్గొన్నారు.

# సెయింట్ ఆన్స్ స్కూల్‌లో నేషనల్ సైన్స్ డే



**జనగామ ప్రతినిధి, ఫిబ్రవరి 28(జనంసాక్షి):** నేషనల్ సైన్స్ డే సందర్భంగా సెయింట్ ఆన్స్ స్కూల్ జనగాం ఆధ్వర్యంలో నర్సరీ నుండి ఐదవ తరగతి విద్యార్థులచే విజ్ఞాన ప్రదర్శన ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయుల ప్రోత్సాహముతో విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ, సౌరశక్తి, ప్రకృతి వనరుల వినియోగము, జీవశాస్త్రం మరియు ఇంగ్లీష్ గ్రామర్ మొదలగు వాటిపై చక్కని నమూనాలు తయారు చేసి వాటి గురించి వివరించారు. ప్రదర్శనను చూడడానికి వచ్చిన తలిదండ్రులు ఇతరులు చాల సంతోషంతో పిల్లలను ప్రోత్సహించారు. ఈ విజ్ఞాన ప్రదర్శన విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడంలో విజయవంత అయింది భవిష్యత్తులో మరిన్ని ప్రదర్శనలు నిర్వహించాలని పాఠశాల యాజమాన్యం నిర్ణయించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ సిస్టర్ ఇన్నమ్మ, డాక్టర్ సుధీర్, ప్రధానోపాధ్యాయులు ప్రధానోపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పీఎం శ్రీ, సర్వ శిక్ష అభియాన్ పనులు పూర్తి చేయాలి

- **జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**భూపాలపల్లి, ఫిబ్రవరి 28 (జనం సాక్షి):** పిఎం శ్రీ, సర్వ శిక్షా అభియాన్ పనులను మార్చి 20వ తేది వరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ టిజి డబ్ల్యూ ఈ ఐడిసి ఇంజినీరింగ్ అధికారు లను ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో విద్యా, టిజి టిజి డబ్ల్యూ ఈ ఐడిసి ఇంజనీరింగ్ అధికారులతో నిధులు మంజూరు, చేపట్టాల్సిన. పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పిఎం శ్రీ 8 పాఠశాలలకు, సర్వ శిక్షా అభియాన్ 5 పాఠశాలలకు నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. అట్టి నిధులతో సైన్స్, కంప్యూటర్ ల్యాబ్స్ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ నెల 20వ తేది వరకు అన్ని పనులు పూర్తి కావాలని, ఎంఈఓలు నిరంతర తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీఈఓ రాజేందర్, టిజిడబ్ల్యూ ఈ ఐడిసి ఈఈ నరేందర్ రెడ్డి, ఎంఈఓలు తదితరులు పాల్గొన్నారు.





## ఎస్టీలో వర్గీకరణ చేయాల్సిందే

- **తుడుం దెబ్బ డిమాండ్**

**గంగారం, ఫిబ్రవరి 28 (జనం సాక్షి) :** మండల కేంద్రంలో ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్ లు పాల్గొని మాట్లాడారు. మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సువర్ణపాక వెంకటరత్నం అధ్యక్షతన ఏర్పాటుచేసిన ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ఎస్టీలలో లంబాడీలను కలపడం వల్ల ఆదివాసులకు తీరని అన్యాయం జరుగుతోందని ఆదివాసులకు చెందాల్సిన లబ్ధి చెందడం లేదని రాజకీయంగా ఆర్థికంగా ఉద్యోగ ఉపాధి పరంగా ఆదివాసీలు పూర్తిగా నష్టపోవడం జరుగుతోందని అన్నారు అందుకే ఎస్టీలలో వర్గీకరణ చేస్తే ఆదివాసీలకు సమగ్ర న్యాయం జరుగుతోందని వారు అన్నారు. ప్రపంచ ఆదివాసి మహిళా దినోత్సవం సందర్భంగా ములుగు జిల్లా ఏటూరు నాగారం మండల కేంద్రంలో మార్చి 8న ఆదివాసి మహిళా సంఘం మహాసభను నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో ఆదివాసీలు ఆదివాసి ప్రజలు ఉద్యోగులు విద్యార్థులు మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి బుర్ర యాదగిరి మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సువర్ణపాక వెంకటరత్నం చీమల శివకుమార్ గంగారం కొత్తగూడ గూడూరు బయ్యారం గార్ల మహబూబాబాద్ కేసముద్రం మండలాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## కాటారం పాలిటెక్నిక్ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

**కాటారం, ఫిబ్రవరి 28: (జనం సాక్షి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రొఫెసర్లు విద్యార్థులకు విజ్ఞాన శాస్త్రం పై అవగాహన సదస్సు నిర్వహించి, విజ్ఞాన శాస్త్ర ప్రాముఖ్యత గురించి అర్థమయ్యేలా వివరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్స్ ప్రొఫెసర్ వీ రవీందర్, వి కిషన్, ఎం రాధా కిషన్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రాజ్ కుమార్, అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సీఈఐఆర్ పోర్టల్ ను సద్వినియోగం చేసుకోవాలి: ఎస్ఐ అభినవ్

**కాటారం, ఫిబ్రవరి 28(, జనం సాక్షి ):** కాటారం మండల స్థానిక పోలీస్ స్టేషన్లో సెల్ ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వెంటనే సిఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేయడం వలన సులభంగా దొరుకుతాయని కాటారం ఎస్సై అభినవ్ తెలిపారు. శుక్రవారం చోరీకి గురైన, పోగొట్టుకున్న 5 సెల్ ఫోన్లను బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై అభినవ్ మాట్లాడుతూ ఎవరైనా వారి ఫోన్లు పోగొట్టుకున్న దొంగతనాన్ని గురైన అట్టి ఫోన్ వివరాలను సీఈ ఐ ఆర్ పోర్టల్ లో నమోదు చేసుకోవాలన్నారు. దీని ద్వారా ఫోను పొందే అవకాశం ఉంటుందని. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎవరైనా మొబైల్ ఫోన్లను అనుమానంత వ్యక్తులు ఇతర విలువైన వస్తువులు దొరికితే సమీప పోలీస్ స్టేషన్ లో అప్పగించాలని అన్నారు. అంతేకానీ అలాంటి వస్తువులను తమ దగ్గర ఉండడం నేరమని ఎస్సై అభినవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు గణేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## నేత్రపర్వంగా శ్రీ భవాని సహిత గణపేశ్వరుడి గ్రామోత్సవం

- **పురవీధుల గుండా కొనసాగిన ఊరేగింపు**
- **పెద్ద ఎత్తున స్వామి వారిని దర్శించుకున్న భక్తులు**

**గణపురం, ఫిబ్రవరి 28( జనం సాక్షి):** కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో శివ కళ్యాణ మహోత్సవం అనంతరం శుక్రవారం సాయంత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరుని గ్రామోత్సవం కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో మహిళల కోలాటాల మధ్య ఊరేగింపు నేత్రపర్వంగా కొనసాగింది. ఊరేగింపు మండల కేంద్రంలోని పురవీధుల్లో కొనసాగింది ఈ సందర్భంగా భక్తులు శ్రీ భవాని సహిత గణపేశ్వరుడిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఊరేగింపు సందర్భంగా భక్తులకు ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు, విజయ్ కుమార్ ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.



## నెలవారి నేర సమీక్ష



**ములుగు బ్యూరో, ఫిబ్రవరి 28 (జనం సాక్షి):** శుక్రవారం రోజున ములుగు జిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లా ఎస్పీ డా. శబరిష్.పి నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ ఈ నెలలో నమోదైన కేసుల వివరాలపై పోలీస్ స్టేషన్ ల వారీగా ఆరా తీసి,కేసులలో త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. దొంగతనాలు, ఆర్థిక నేరాలలో ఫిర్యాదుదారులకు న్యాయం జరిగేలా దర్యాప్తును ముమ్మరం చేయాలని, పోగొట్టుకున్న నగదు లేదా వస్తువులను బాధితులకు అప్పగించేలా కృషి చేయాలి అని ఆదేశించారు.పాత కేసుల దర్యాప్తులో పురోగతిని పరిశీలించి, త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలని,బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. మహిళలపై జరిగే నేరాలలో వీలైనంత త్వరగా విచారణ చేసి పరిష్కరించ డానికి తగిన చర్యలు తీసుకోవాలి అని ఆదేశించారు.ఈ నెల 12 నుండి 16 మధ్య జరిగిన మినీ మేడారం జాతర సందర్భంగా బందోబస్తును విజయవంతం చేసిన ప్రతి అధికారికి, సిబ్బందికి అభినందనలు తెలియజేశారు.

# విజ్ డమ్ హై స్కూల్ లో ఘనంగా జాతీయ సైన్స్ డే వేడుకలు

**నర్సంపేట ఫిబ్రవరి 28 (జనం సాక్షి) :** జాతీయ సైన్స్ డే సందర్భంగా విజ్ డమ్ హై స్కూల్ లో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా హై స్కూల్ లో జరిగిన సైన్స్ ఫేర్ వేడుకల్లో శాస్త్ర -సాంకేతిక, గణిత, సాంఘిక శాస్త్ర, తెలుగు, హిందీ,ఇంగ్లీష్ భాషా సామర్థ్య రంగాల్లో దాదాపు 500 మంది విద్యార్థులతో 200కు పైగా ఎగ్జిబిట్లను, విజ్ డమ్ ప్రీ స్కూల్ నందు 120 మంది విద్యార్థులతో 50 ఎగ్జిబిట్లను ప్రదర్శించడం జరిగింది. లో కాస్ట్ నో కాస్ట్ విధానం తో చిన్నారులు పలు రకాల పరికరాలను, నిత్యజీవితంలో సమస్త మానవాళికి అవసరమగు వాటిని రూపొందించి పలువురి పట్టణ ప్రజల, తల్లిదండ్రుల, విద్యాభిమానుల ప్రశంసలను పొందడం జరిగింది. లో కాస్ట్ నో కాస్ట్ విధానంలో చిన్నారులు తమ మేధాశక్తిని ఉపయోగించి పలు రకాల ఎగ్జిబిట్లను ప్రదర్శించడం విశేషం. ప్రపంచ ప్రఖ్యాత భారతీయ భౌతిక శాస్త్రవేత్త నోబెల్ బహుమతి గ్రహీత సర్ సివి రామన్ (రామన్ ఎఫెక్ట్) ని స్మరిస్తూ పాఠశాలలో సైన్స్ ఒలంపియాడ్ పరీక్షలను నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాతృభూమి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ మోహన్ రావు మాట్లాడుతూ విద్యార్థులు బాల్య దశ నుండే సృజనాత్మక శక్తిని కలిగి ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలిస్తూ భావిభారత శాస్త్రవేత్తలుగా రాణించాలని, ప్రపంచ దేశాల్లో భారతదేశాన్ని ప్రథమ స్థానంలో నిలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్ జావేద్, కరస్పాండెంట్ జహంగీర్, అకాడమిక్ ఇన్చార్జి నాజియా ఇక్బాల్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, ప్రీ స్కూల్ ప్రిన్సిపాల్ ఫహీం సుల్తానా, సైన్స్ ఫెయిర్ ఇన్చార్జి రఘుపతి రెడ్డి, హారిక, వీరభద్రయ్య, సుకన్య, వెంకటేశ్వర్లు, యాదయ్య, అరుణ, రమ్య, ఆంజనేయులు, సుహాసిని, దివ్య, సరితా రాణి, మాధవి, భద్రయ్య లతోపాటు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## విద్యుత్ ఉద్యోగులకు టూల్ కిట్లు సేఫ్టీ కిట్లు పంపిణీ..

- **ఉద్యోగుల భద్రతకే సేఫ్టీ కిట్లు..**
- **విద్యుత్ డి ఈ పులుసుం నాగేశ్వరరావు.**



**ములుగు ప్రతినిధి, ఫిబ్రవరి 28(జనంసాక్షి) :** ములుగు సెక్షన్ మరియు మల్లంపల్లి సెక్షన్ క్షేత్రస్థాయి విద్యుత్ ఉద్యోగులకు టూల్ కిట్లు మరియు సేఫ్టి కిట్లు ములుగు డిఈ పులుసం నాగేశ్వర్రావు అధ్యరంలో డివిజన్ ఆఫీస్ యందు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సిఎండి ఆదేశానుసారం విద్యుత్తు ఉద్యోగుల భద్రతా ప్రమాణాలను మెరుగు పరచడానికి టూల్ కిట్లు అందజేయడం జరిగిందని ప్రతి లైనులో పనిచేసే ప్రతి సిబ్బంది భద్రతా ప్రమాణాలు పాటించాలని మరియు వేసవిలో నిరంత విద్యుత్తు వినియోగ దారులకు అందజేయాలని ఈ సందర్భంగా ఉద్యోగులను ఆదేశించడమైనది. ఈ కార్యక్రమంలో ఏడిఈ వేణుగోపాల్, ములుగు ఏఈ బానోతు రవి, ములుగు, మల్లంపల్లి క్షేత్రస్థాయి విద్యుత్తు ఉద్యోగులు పాల్గొన్నారు.